WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జులై 10, 2024 | సంపుటి - 20 | సంచిక 230 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## సెప్టిక్ ట్యాంకులో పడ్డ బాలుడు

### పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఘటన

### కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు

### అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ కార్యకర్తల రాస్తారోకో



**పెద్దపల్లి రూరల్, జులై9(నినాదం):**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో సెప్టిక్ ట్యాంకులో జాన్ వెస్లీ(8)అనే బాలుడు పడ్డ సంఘటన మంగళవారం కలకలం రేపింది. ప్రస్తుతం బాలుడు కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాలివి.. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సుదనపల్లికి చెందిన శ్రీనివాస్– రాములమ్మ దంపతులు జీవనోపాధి కోసం కరీంనగర్ లో ఉంటున్నారు. ▸▸2లో..

# దండకారణ్యంపై నిఘా

### అమరవీరుల స్థూపాల నిర్మాణంపై అన్నల దృష్టి

### వారోత్సవాలను అడ్డుకొనేందుకు పోలీసుల యత్నాలు

### జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు వారోత్సవాలు

ఛత్తీస్‌గఢ్ తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు దండకారణ్యంపై పోలీసులు గురి పెట్టారు. జూలై 28న నక్సలైట్ ఉద్యమ స్థాపకుడు చారు మజుందార్ వర్ధంతి. ఈ సందర్భంగా ప్రతి ఏడాది జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈసారి కూడా వారోత్సవాలకు మావోయిస్టు పార్టీ సన్నద్ధం అవుతుండడంతో కేంద్ర బలగాలతో పాటు చత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల భద్రతా బలగాలు అప్రమత్తమైనాయి.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):**
మరో ఐదేళ్ళలో ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీ లేకుండా చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించినట్లుగానే దండకారణ్యంలో మావోయిస్టు నిర్మూళన ఆపరేషన్ వేగంగా కొనసాగుతోంది. ఒక వైపు మావోయిస్టుల లొంగుబాట్లు, మరోవైపు అరెస్టులు, ఇంకోవైపు ఎన్‌కౌంటర్ల త్రిముఖ వ్యూహంతో పోలీసులు ముందడుగు వేస్తున్నారు. తరువాయి2లో..





### పది లక్షల ఎకరాలకు సాగునీరు

# అందించడమే లక్ష్యం

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్‌ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. మంత్రి పర్యటనలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ ఉన్నారు. ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్‌లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):**
ట్రైలర్‌కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పంపు హౌస్‌లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగ్హై కంపెనీ రూపొందించినవని, చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని, వారు వచ్చిన అనంతరం పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నదని తెలిపారు. పంపు హౌస్‌లో ఇరిగేషన్, ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయినవి తెలిపారు. మోటర్లు చైనావి అయినందువలన వారి ఇంజనీర్‌ల సమక్షంలో ట్రయల్ రన్ పూర్తి చేసుకొని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆగస్టు నెలలో గోదావరి జలాలను ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించడం జరుగుతుందన్నారు. ఇది ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రిల కోరిక అన్నారు. ▸▸2లో..

## గతం కావద్దు పునరావృతం

- వనమహోత్సవంలోనైనా తప్పిదాలకు చెక్ పెట్టాలి
- బీఆర్ఎస్ పాలనలో మొక్కలు లెక్కలకే పరిమితం
- ఇప్పుడైనా అధికారుల తీరు మారకుంటే అంతే సం'గతులు'



మంథనిలో విద్యుత్ శాఖ సిబ్బంది నరికిన చెట్టు

గత ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు నాటింది. దీనికోసం రూ. కోట్లు గుమ్మరించింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో పచ్చదనం పెంపుకు శ్రీకారం చుట్టింది. అయితే మార్పు పేరులో కాకుండా అధికారుల తీరులో రావాల్సి ఉంది. మొక్కలు నాటడంతోనే సరిపెట్టకుండా సంరక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలి.

**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం):**
వనమహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.20 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించింది. జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్దేశించింది. ఇప్పటికే ఈ కార్యక్రమం కొనసాగుతోంది. అయితే గతంలో హరితహారం కార్యక్రమంలో అధికారులు చేసిన పొరపాట్ల నుంచి గుణపాఠ నేర్చుకోవాలి. మళ్లీ పాత పరిస్థితి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. 2లో..

## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా

- పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం
- పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే
- ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు నడుస్తోంది
- మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోడీ

02

**మాస్కో,జూలై9(నినాదం):**
రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ది సాధించిందని అననారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.



### మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

### ఇందిరా పార్క్ వద్ద మహిళా మోర్చా ధర్నా

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జూలై9(నినాదం):**
ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. తరువాయి2లో..

### జాతీయ రహదారుల నిర్మాణానికి

# సహకరిస్తాం

### ఆటంకాలు ఉంటే తొలగిస్తాం

### ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి సహకరించండి...

### హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించాలి

### ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్



తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు.

**హైదరాబాద్,జూలై9(నినాదం):**
భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆయన నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్.హెచ్.ఏ.ఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బందులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి తరువాయి2లో..

### రాహుల్ ప్రధాని కావడమే లక్ష్యమా ?

- రాష్ట్రాల సమస్యలు పక్కన పెడితే ఎలా
- కెసిఆర్ అహంకారంపై మాత్రమే ప్రజలు ఓట్లేశారు
- కాంగ్రెస్‌పై ప్రేమతో ఓటేయలేదని గుర్తించని కాంగ్రెస్
- ఎపిలోనూ వ్యూహాత్మకంగా దెబ్బతిన్న కాంగ్రెస్

▸▸4లో..

## రాజ్యాంగ ప్రతినిచూపడం కాదు..

### దానిని ఆచరించి గౌరవించాల్సిన బాధ్యత మీదే

ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..రాజ్యాంగానికి అపహాస్యం

తెలంగాణలో ఫిరాయింపులపై సుప్రీం తలుపు తడతాం

రాహుల్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

▸▸2లో..





# సెప్టిక్ ట్యాంకులో పడ్డ బాలుడు



వీరికి ఇద్దరు పిల్లలు. శ్రీనివాస్ రాములమ్మ దంపతులు మంగళవారం స్వగ్రామం నుంచి కరీంనగర్ వెళ్లేందుకు రైల్లో పెద్దపల్లికి వచ్చారు. కాగా శ్రీనివాస్ కు విరేచనాలు కావడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. దీంతో ఆయన భార్య ఇద్దరు పిల్లలతో ఆస్పత్రిలోనే ఉంది. బుధవారం ఉదయం టాయిలెట్ కోసం కొడుకు జాన్ వెస్లీని బయటకు తీసుకొచ్చింది. తన వెనకే బాబు వస్తున్నాడని భావించి లోపలికి వెళ్ళింది. బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయాడు. అయితే బాలుడు కనిపించకపోవడంతో తల్లి కంగారుపడింది. బాలుడు సెప్టిక్ ట్యాంక్ లో పడ్డ విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది బయటకు తీశారు. బాలుడు మురుగునీరు మింగి అపస్మారక స్థితికి చేరడంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించారు. సెప్టిక్ ట్యాంక్ పై మూత లేకపోవడం వల్ల ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలుడు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు సందర్శించి వివరాలు ఆరా తీశారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో సెప్టిక్ ట్యాంక్ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటనున్న రాజీవ్ రహదారిపై బీజేపీ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.

# గతం కావద్దు పునరావృతం

**విద్యుత్తు లైన్ల కింద నాటితే అంతే సం'గతి'**

వానలు వాపస్ రావాలి అనే నినాదంతో గత ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉద్దేశం మంచిదే అయినా అధికారుల తీరు వల్ల హరితహారం చాలా చోట్ల అభాసు పాలయింది. మొక్కలు నాటే విషయంలో ముందు చూపు లేక మొక్కలు లెక్కలకే పరిమితమయ్యాయి. విద్యుత్తు లైన్ల కింద గతంలో నాటిన మొక్కలు పెరిగి పెద్దయ్యాక విద్యుత్ శాఖ సిబ్బంది వాటిని నరికేయడం చాలా చోట్ల జరిగింది. వర్షాకాలంలో విద్యుత్ సరఫరా లో అంతరాయాలను నివారించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది హరితహారం చెట్లను నరకడం కొనసాగుతోంది. అలాగే రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు విస్తరణలో తొలగించిన పరిస్థితి చాలా చోట్ల జరిగింది. ఇక నిర్వహణ లోపంతో లెక్కలేనన్ని మొక్కలు ఎండిపోయాయి. ట్రీగార్డులు లేక మొక్కలు చాలాచోట్ల పశువుల పాలయ్యాయి. ఒక్క పెద్దపల్లి జిల్లాలోనే 9 కోట్ల పైగా మొక్కలు నాటారు. ఇందులో ఎన్ని ఉన్నాయన్నది ప్రశ్నార్థకమే. గత ప్రభుత్వ హయాంలో అధికారులు ఒకసారి చేసిన పొరపాటే మళ్లీ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో పచ్చదనం పెంపు కోసం నాటే మొక్కల సంరక్షణలో చిత్తశుద్ధిని ప్రదర్శించాల్సి ఉంది. లేదంటే గతం పునరావృతం కావడం ఖాయం.

# జాతీయ రహదారుల నిర్మాణానికి సహకరిస్తాం

మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ `విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్ `విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధానించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ `కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీం ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత భాజపాదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం.. వారికి రూ.20 వేల బాకీ ఉందని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు. 'కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి.. బస్సులు తగ్గించారు. తెలంగాణ ఆడబిడ్డల తరఫున ప్రశ్నించే బాధ్యత మేం తీసుకున్నాం. హామీల అమలు కోసం సీఎంపై ఒత్తిడి తెస్తాం. కర్ణాటకలో కూడా హామీలు అమలు చేయట్లేదు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటనల కోసం పన్నులు ఉపయోగిస్తున్నారు. హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నా. పథకాల పేరుతో తెచ్చిన అప్పులు ఏం చేస్తున్నారు? మహిళలపై సీఎంకు గౌరవం ఉంటే బెల్ట్ షాపులు మూయించాలి. రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయినా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.



# దండకారణ్యంపై 'నిఘా'



**మొదటిపేజీ తరువాయి**

వరుస ఎన్‌కౌంటర్లలో గడిచిన ఆరు నెలల కాలంలో వందకిపైగా మావోయిస్టులను మట్టుబెట్టి ఊపుమీదున్న ప్రత్యేక భద్రతా బలగాలు జాయింట్ ఆపరేషన్ తో దూసుకపోతున్నాయి. ఇప్పటికే అవసరమైన ప్రాంతాల్లో భద్రతా బలగాలతో స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసిన ప్రభుత్వాలు కూంబింగ్ ఆపరేషన్ షురూ చేశాయి. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా దండకారణ్యంలో అడుగులు పడుతున్నాయి. ఫలితంగా మావోయిస్టులకు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. దీంతో మావోయిస్టుల సంఖ్య ఛత్తీస్‌గఢ్‌లో క్రమేపీ తగ్గుతోందని చెప్పవచ్చు.

**అమరవీరుల స్థూపాలపై అన్నల దృష్టి**

ఈ ఏడాది మావోయిస్టులకు కలిసిరావడంలేదని చెప్పవచ్చు. జనవరి నుంచి జూన్ వరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు భారీ నష్టాన్ని చవిచూశారు. సకాలంలో సరైన వైద్యం అందక అనారోగ్యంతో కొందరు నేతలు చనిపోయినట్లు వార్తలు వస్తుండగా, ఎదురుకాల్పుల్లోను కీలక నేతలను మావోయిస్టు పార్టీ కోల్పోయింది. ఈ నష్టాన్ని భర్తీ చేయడం కోసం కొత్త రిక్రూట్‌మెంట్‌పై దృష్టిపెట్టిన మావోయిస్టు పార్టీ క్యాడర్‌లో ఆత్మస్థైర్యం పెంపొందిస్తూ ఈసారి అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీలో ఊపు, ఉత్సాహాన్ని నింపడం కోసం ఏర్పాట్లు చేసుకుంటోంది. అందులో భాగంగా అమరవీరుల పేరిట స్థూపాలు నిర్మించి సభలు, సమావేశాలు పెట్టి ఘనంగా అమరవీరులను స్మరించుకునేలా ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు నిఘావర్గాల నుంచి అందిన సమాచారంతో భద్రతా బలగాలు అప్రమత్తమైనాయి. మావోయిస్టు కొరియర్లుగా అనుమానిస్తున్న వారిపై నిఘా పెట్టి సీజీ – టీజీ సరిహద్దు దండకారణ్యంపై డేగకన్ను వేసి ఉంచాయి.

**వారోత్సవాలను అడ్డుకునే పనిలో పోలీసులు**

ఇటీవల పెద్ద పెద్ద నాయకులను, ముఖ్యమైన కేడర్‌ని కోల్పోయిన మావోయిస్టు పార్టీ చాలెంజ్‌గా తీసుకొని అమరవీరుల వారోత్సవాలు జరపడానికి సిద్ధమౌతుంటే వాటిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలోకి దిగారు. వారోత్సవ ఏర్పాట్లకి సంబంధించి ఏ వస్తువు కూడా దండకారణ్యంలోకి పోకుండా పోలీసులు ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు. అడవిలోకి నిత్యావసర సరుకులు వెళ్ళకుండా అవసరమైతే నెల రోజులపాటు దండకారణ్య గ్రామాల వారపుసంతలకు బ్రేక్ వేయాలనే ఆలోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు ప్రభావిత అటవీప్రాంత ఆదివాసీ గ్రామాలపై నిఘాపెట్టారు. అందులో భాగంగాగిరిజన గూడెంలలో ఇంటింటి సోదాలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు ఉంటే ఆరా తీస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై ప్రభుత్వ నిషేధిత మావోయిస్టులకు ఎవరు ఏ విధంగా సహకరించరాదని, అలాగే మావోయిస్టుల సభలు, సమావేశాలకు వెళ్ళవద్దని చెప్పి వారిని చైతన్య పరుస్తున్నారు. ప్రభుత్వ పరంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పోలీసులు ఆదివాసీలకు తెలియజెప్పి అన్నలకు దూరంగా ఉండమని హితబోధ చేస్తున్నట్లు సమాచారం.

**మన్యంలో నెలరోజుల ఉత్కంఠ**

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో జూలై మాసమంతా అటవీప్రాంతవాసులకు హైటెన్షన్ అని చెప్పవచ్చు. వారోత్సవాలను విజయవంతం చేయడం కోసం మావోయిస్టులు, వాటికి అడ్డుకట్ట వేయడానికి పోలీసులు ఇలా ఎవరి ఎత్తుగడల్లో వారు ఉంటారు. ఈ నేపథ్యంలో అటవీ ప్రాంత ఆదివాసీలు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోక తప్పదు. పోలీసులకు, మావోయిస్టులకు నడుమ ఆధిపత్య పోరు మూలంగా ఏ క్షణంలో ఏమౌతుందో అనే భయంతో ఆదివాసీ గూడెంల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతారు.

# పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

కృష్ణా జలాలు అనుకున్న సమయంలో శ్రీశైలం నాగార్జునసాగర్‌కు రాకపోయినా వైరా ప్రాజెక్టు, సాగర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఆయకట్టుతోపాటు మధ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గోదావరి జలాలను పంపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు.

ఈ పంప్ హౌస్‌లో పంపులు బిగించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందువలన ఈ సంవత్సరం తప్పనిసరిగా ట్రయల్ రన్ పూర్తి చేయకపోతే పంపులకు కూడా ప్రమాదం ఉన్నదని నిపుణులు సూచించారని తెలిపారు. ట్రైలర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూలూరుపాడు టర్నల్ పూర్తి అయ్యే లోపు గోదావరి జలాలను వాడుకుంటూ పంప్ హౌస్‌లను వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే ఈ పంపులు చెడిపోకుండా చూసుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని ఆయన తెలిపారు. ఏన్కూరు టర్నల్, లింక్ కెనాల్ ను అత్యవసర ప్రాతిపదికపైన ముఖ్యమంత్రి అనుమతితో ఈ నెలలో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. టర్నల్ వరకు 104 కిలోమీటర్ల కెనాల్‌ను 97 శాతం పూర్తి అయిందని కేవలం మూడు శాతం లైనింగ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నవని అవి కూడా ఈ సీజన్ తర్వాత పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఈ మూడు పంప్ హౌస్‌లను వినియోగించుకోవడంతోపాటు నాగార్జునసాగర్ ఆయకట్టుకి, మీడియం ప్రాజెక్టులు అయిన వైరా లంక సాగర్‌కు ఈ సంవత్సరం గోదావరి జలాలను తరలిస్తామని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి యాతలకుంట టర్నల్ పనులు పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలోపాటు అశ్వరావుపేట నియోజకవర్గానికి కూడా నీరు అందిస్తామని తెలిపారు. 7800 కోట్ల రూపాయల ఖర్చుతో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టామని వీటిని వినియోగంలోకి తేవడంతోపాటు జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరుకు చేరుస్తామని తెలిపారు. అక్కడ మున్నేరు మీద ఆకేరు మీద టర్నల్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసరం అయినా జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేయాలని, పది కిలోమీటర్ల ఫారెస్ట్ అనుమతి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆనాడు 13,500 కోట్లతో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 7800 కోట్లు ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ పంప్ హౌస్‌లను వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ ఆయకట్టు మూడు లక్షల ఎకరాలకు మొత్తం పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే తన కోరిక అని మంత్రి తెలిపారు.

ఇల్లందు నియోజకవర్గానికి కూడా గోళ్ళపాడు నుంచి నీరు అందించడం సాధ్యం కాలేదని, అటవీ అనుమతులు లభించకపోవడం వలన సాధ్యపడలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలిస్తామని ఆయన అన్నారు. గోదావరి పైభాగంలో ఉన్నటువంటి ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గానికి తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ దుమ్ముగూడెం మండలంలోని 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నదని దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అన్ని నియోజకవర్గాలకు నియోజకవర్గానికి కొత్తగా లక్ష ఎకరాల చొప్పున సేద్యంలోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటి పథకానికి కూడా వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు ఉన్నందువల్ల సాగర్ నీరు రాకపోయినా గోదావరి జలాలతో త్రాగునీరు సాగునీరు ఆ గోదావరి తల్లి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీర్ పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఈనెలలోనే ఈ మూడు పంప్ హౌస్‌ల ట్రయల్ రన్ పూర్తి చేస్తామని దీని కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే సురేష్ కుమార్ ఇతర ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

న్యూఢిల్లీ:

రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రావడం లేదా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ప్రశ్నించారు. మాజీమంత్రి హరీశ్‌రావు, రాజ్యసభ సభ్యులు కెఆర్ ఉరేవ్ రెడ్డిలతో కలసి ఆయన ఢల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దాన్ని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని మండిపడ్డారు. ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఆ పార్టీయేనన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు వేస్తామని, స్పీకర్‌ను కలసి ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే ఫిరాయింపుల అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం అన్నారు. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెబుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. ఆయారాం, గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అది పోచారం దాకా వచ్చిందన్నారు. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని కెటిఆర్ విమర్శించారు. గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేని సుప్రీకోర్టు డిస్‌క్వాలిఫై చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారిని డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు. పార్లమెంట్‌లో ఆయన రాజ్యాంగాన్ని చూపిస్తారు కానీ ఆ రాజ్యాంగాన్ని మాత్రం పాటించడం లేదన్నారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తాం. సుప్రీంకోర్టులో కేసు వేస్తాం. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారు. ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో బీఆర్ఎస్ ఎంఎల్ఏను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌కు ప్రజలు 9 సార్లు అధికారం కట్టబెట్టారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మా భారాస ఎమ్మెల్యేలను ఆరుగురిని లాగేసుకుంది. ఆరుగురు ఎమ్మెల్సీలు, ఒక రాజ్యసభ సభ్యుడిని చేర్చుకుందని కేటీఆర్ అన్నారు. యాంటీ డిఫెక్షన్ లా తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని.. ఇప్పుడు వలసలను



ప్రోత్సహించేది కూడా కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పుడు ఆ హామీలనే మర్చిపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి వాటినీ విస్మరించారన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణ మాఫీ చేస్తామని ప్రకటించారని.. ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. అసెంబ్లీ స్పీకర్.. పార్టీ మారిన ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోకపోతే తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా మన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డాడని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని.. రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

# భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా

**మొదటిపేజీ తరువాయి**

ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు. డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా పోరాడిరది. ఓటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు. 10 సంవత్సరాలలో సెమీకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరంచడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. ఉక్రెయిన్`రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్`రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్‌ల్లోకి పడిపోయినా, మన బంధం మాత్రం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు. ఇకపోతే మోదీ, పుతిన్ 22వ భారత్`రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరపనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు వెల్‌కం చెప్పారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్‌కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.



రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్`పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్`రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు.

## కేయూఎస్‌డిఎల్‌సిఈ వార్షిక పరీక్షల హాల్ టిక్కెట్లలో సబ్జెక్టులు గల్లంతు

**పరీక్షలు రాసిన ఫెయిల్ చేస్తున్న ఎస్‌డిఎల్‌సిఈ ఎగ్జామినర్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 09 (నినాదం న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ లర్నింగ్ అండ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్( ఎస్ డి ఎల్ సి ఈ) డిగ్రీ బీ బీ ఏ ఫైనల్ ఇయర్ వాళ్ళకి జులై 9, జులై 12 ఎగ్జామ్ టైం టేబుల్ లో అడ్వాన్స్ ఫైనాన్షియల్ అకౌంటింగ్, ఇన్వెస్టిమెంట్ మేనేజ్మెంట్ అని పడింది. హాల్ టికెట్ పైన కన్స్యూమర్ బిహేవియర్ జూలై 9, సేల్స్ మేనేజ్మెంట్ జులై 12 అని ప్రింట్ అయింది. ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో అడిషనల్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ నరేందర్ ని కలిస్తే ఫైనల్ ఇయర్ టర్మ్ ఫీజు మీరే కట్టిరా వేరే వాళ్ళతో కట్టించారా..? ఎల్బీ కాలేజ్ స్టడీ సెంటర్ క్లాస్ వెళ్లట్లేద..? ఏం సబ్జెక్ట్స్ ఉన్నాయో నీకు తెలవదా అని నాకే ఎదురు ప్రశ్న వేసి, క్లాసెస్ అటెండ్ అవ్వలేద..? మీకు సబ్జెక్ట్ తెలవదా అని నన్నే ఎదురు ప్రశ్నించి సమస్యను పరిష్కరించకపోగా ఎస్ డి ఎల్ సి ఈ బ్లాక్ రూమ్ నెంబర్ 19 సుదయ్య ని కలవమన్నారు, అడిషనల్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎన్ నరేందర్ ఆదేశాల మేరకు ఏ సుదయ్య నీ కలుద్దామని రెండు రోజులు వెళ్ళగా అతను గైర్హాజరులో ఉన్నాడు. ఫీజులు వసూలు చేస్తున్నారు కానీ బుక్స్ మెటీరియల్స్ సిలబస్ కాపీ ఇవ్వట్లేదు, డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం మెటీరియల్స్ గురించి అడిగితే అతను ఇచ్చిన సమాధానం ఏంటంటే పాత డైరెక్టర్ వైస్ చాన్సులర్ అడ్మినిస్ట్రేషన్ తప్పిదం వల్లే మెటీరియల్స్ కి ఇబ్బంది అవుతుందని చెప్పారు. తాను వచ్చి నాలుగు నెలలు అవుతుందని చెప్పారు. జాయింట్ డైరెక్టర్ జగన్ ని మెటీరియల్స్ గురించి అడిగినప్పుడు ఆయన ఇచ్చిన సమాధానం ఏమిటంటే బి బి ఏ అడ్మిషన్ తీసుకోవడం తప్పే ఎక్కువ విద్యార్థులు జాయిన్ అవ్వట్లే కే యూ ఎస్ డి ఎల్ సి ఈ గురించి మీకు అన్నీ తెలిసి కూడా మమ్మల్ని ఎందుకు అడుగుతున్నారు అని అన్నారు. ఎనిమిది నెలల నుండి తిప్పించుకొని సిలబస్ కాఫీ జూన్ 18 కి ఇచ్చారు, జూన్ 13వ తారీకు వార్షిక పరీక్షలు ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్, ఫైనల్ ఇయర్ ప్రారంభమైనవి, చాట్ జిపిటి, యూట్యూబ్ లో సిలబస్ ప్రిపేర్ అవ్వాల్సి వస్తుంది, ఎంత బాగా రాసిన సబ్జెక్ట్స్ అన్ని ఫెయిల్ చేస్తున్నారు. ప్రొఫెసర్ కాకుండా చదువు రాని వాళ్ళు ఆన్సర్ షీట్స్ వాల్యుయేషన్ చేస్తున్నారని ఒక ప్రొఫెసర్ చెప్పారు 21,25,26 మూడు వివిధ సబ్జెక్టుల్లో మార్క్స్ వచ్చిన నాకు ఎనిమిది సబ్జెక్టు ఫెయిల్ అయితే రీవాల్యుయేషన్ కోసం పెట్టుకుంటే ఫలితం లేకుండా పోయింది. 8 సబ్జక్ట్స్ నాట్ బెనిఫిట్ అని వచ్చింది. 14 మార్కులు 18 మార్కులు వచ్చిన వాళ్ళకి రీవాల్యుయేషన్ లో 35 మార్క్స్ వేసి పాస్ చేశాడు 21: మార్క్స్ 25 మార్క్స్26 మార్క్స్ వచ్చిన నాకు రీవాల్యుయేషన్ రిజల్ట్ లో నాట్ బెనిఫిటెడ్ అని వచ్చింది. కేవలం సప్లిమెంటరీ, రీవాల్యుయేషన్ ఫీజుల రూపంలో డబ్బులు దండుకోవడానికి స్టూడెంట్స్ ని ఫెయిల్ చేస్తున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు బీ బీ ఏలో ప్రస్తుతం ఆర్ట్స్ కాలేజ్ సెంటర్లో ముగ్గురు స్టూడెంట్స్ మాత్రమే పరీక్షలు రాస్తున్నారు. ముగ్గురు స్టూడెంట్స్ ఫైనల్ ఇయర్ సబ్జక్ట్స్ లో మిస్టేక్స్ టైం టేబుల్ లో ఒక విధంగా హాల్ టికెట్ లో ఒక విధంగా తప్పులు పడ్డాయి తప్పులు సవరించి ఆన్లైన్లో సరిచేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం, నాది బీటెక్ అయిపోయి పన్నెండు సంవత్సరాలు అవుతుంది నేను బీటెక్ 72% తో పాస్ అయినా నన్ను కూడా ఫెయిల్ చేశారు.2021 సంవత్సరంలో పీజీ ఎం బి ఏ గ్రూప్ కేయూ డిస్టెన్స్ లో లేకపోవడం వల్ల బీ బీ ఏ లో డిగ్రీ లో అడ్మిషన్ తీసుకోవడం జరిగింది డిస్టెన్స్ డిగ్రీ విద్యార్థులు అంటే చులకన అయిపోయారు, కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి ఈ వాళ్ళకి ప్రశ్న పత్రాలు రోజు 45 నిమిషాలు ఆలస్యం ప్రశ్న పత్రం రావడం విశేషం సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సెంటర్ వాళ్లకి ప్రశ్న పత్రం ఆలస్యంగా గ రావడం విశేషం. కేవలం సప్లమెంటరీ ఫీజు రివల్యూషన్ ఫీజుల కోసం విద్యార్థుల భవిష్యత్తు తో చెలగాటం ఆడుతున్నారు కష్టపడి, ఇష్టపడి చదివే వాళ్ళు ఫెయిల్ అవుతున్నారు చిట్టీలు పెట్టి, మాల్ ప్రాక్టీస్ చేసిన వాళ్ళకి అన్ని పాస్ అవుతున్నారు, చిట్టీలు పెట్టి దొరికిన వారికి మాల్ ప్రాక్టీస్ పాల్పడే వారికి అడ్మిషన్ రద్దుచేసి జీవితాంతం పరీక్ష రాయకుండా కంట్రోల్లో ఆఫ్ ఎగ్జామినేషన్, ఎస్డిఎల్సిఈ డైరెక్టర్ చర్య తీసుకోవాలని నా డిమాండ్. నా లాంటి కష్టపడి పరీక్షలు ప్రిపేర్ అయ్యి రాత్రింబవళ్లు నిద్ర ఆహారాలు మాని చదువుకున్న వాళ్ళకి న్యాయం చేయాలని కోరుతున్నాను, కాకతీయ యూనివర్సిటీ డిస్టెన్స్ డిగ్రీ చేసిన స్టూడెంట్స్ ఎవరు మూడేళ్లలో పాస్ అవ్వట్లే ,ఒక్కొక్కరు నాలుగు నుంచి ఆరు సంవత్సరాలు సమయం పడుతుంది పాస్ అవుట్ కావడానికి కేయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో వ్యాల్యూషన్ చేసే ప్రొఫెసర్ల నిర్లక్ష్యం వల్ల చాలామంది విద్యార్థుల భవిష్యత్తు సర్వనాశనం అవుతున్నాయి. సప్లిమెంటరీ ఎగ్జామ్స్ సంవత్సరానికి రెండుసార్లు పెడితే మాకు పీజీ చేసుకోవడానికి సులువుగా ఉంటుందని, విద్యా సంవత్సరం వృధా కాకుండా ఉంటుంది, మాకు గ్రేడింగ్ సిస్టం కానీ పర్సంటేజ్ సిస్టం గాని పెడితే బాగుంటుంది. ఫస్ట్ క్లాస్ సెకండ్ క్లాస్ థర్డ్ క్లాస్ అని కాకుండా మార్క్స్ మెమో లో 50%, 60%, 70 అని పెడితే బాగుంటుంది. ప్రతి సబ్జెక్టులో 35 మార్క్స్ వేసి అన్ని సబ్జెక్టు కలిపి పర్సంటేజ్ చూస్తే అగ్రికేడ్ పర్సంటేజ్ 35% రావడం వల్ల ఏ గవర్నమెంట్ జాబ్ కి ప్రిపేర్ కాలేకపోతున్నామని చాలామంది విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అన్ని సబ్జెక్టులు బోర్డర్ లో పాస్ చేస్తే పర్సంటేజ్ మీద ఎఫెక్ట్ పడి యుపిఎస్సి, టీజీపీఎస్సీ వంటి పరీక్షలకి అనర్హులం అవుతున్నాం, 40-49% ఓవరాల్ అగ్రిగేట్ పర్సంటే వస్తుంది. ప్రైవేట్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ కి వెళ్తే ఆ పర్సంటే చూసి జాబ్ ఇవ్వట్లేదు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వీలైనంత త్వరగా కాకతీయ యూనివర్సిటీలో 450 మంది ప్రొఫెసర్స్ రిక్రూట్మెంట్ చేసి,పేపర్ వ్యాల్యూషన్ ఉన్నత చదువు చదివిన వాళ్లకి అనుభవం ఉన్న ప్రొఫెసర్లకి వాల్యుయేషన్ బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నాను. వీలైనంత తొందరగా విద్యశాఖ మంత్రిని నియమించి కే యూ డిస్టెన్స్ స్టూడెంట్స్ అందరికీ న్యాయం చేకూర్చాలని కాకతీయ యూనివర్సిటీ డిస్టెన్స్ డిగ్రీ స్టూడెంట్స్ అందరం డిమాండ్ చేస్తున్నాం. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మా సమస్యలు పట్టించుకున్న వారు ఎవరు లేరు , దయచేసి వీలైనంత త్వరలో సమస్యలన్నీ పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నాం. జులై 9 వ తారీకు మధ్యాహ్నం 1.40 గంటలకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో మేడం కలిస్తే మీకు డి ఫామ్ రాలేదు, టైం టేబుల్ లో అడ్వాన్స్ ఫైనాన్స్ అకౌంటింగ్ అని ఉంది ఒకసారి వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేష్ ని కలిసి నిర్ధారించుకోండి అని సలహా ఇచ్చినారు. వైస్ ప్రిన్సిపల్ పుల్లా రమేష్ ని కలవడం జరిగింది మొత్తం క్రాస్ చెక్ చేసి నీకు ఇవాళ ఎగ్జామ్ లేదు కదా అని చెప్పారు. ఎగ్జామ్స్ సెంటర్లో కూడా బీబీఏ వాళ్ల హాల్ టికెట్స్ ప్రదర్శించలేదు.వెంటనే ఎస్ డి ఎల్ సి ఈ ఎగ్జామినర్ మీద తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

# తీగలాగితే డొంక కదిలే

- పట్టుకుంది 90 కిలోలు... విచారిస్తే 642 బస్తాల బియ్యం లభ్యం
- రేషన్ మాఫియా పై ఏపీ - తెలంగాణ పోలీసుల జాయింట్ ఆపరేషన్
- ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రంలో సుమారు 65 టన్నుల బియ్యం స్వాధీనం
- ప్రధాన నిందితుడు నరసింహా రావును అరెస్ట్ చేసిన పోలీసులు



**కోదాడ,జూలై 9 (నినాదం న్యూస్):** పేదోడి కడుపు నింపాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. కానీ ఈ బియ్యం పేదోడి కడుపు నింపడం ఏమో కానీ, అక్రమార్కుల జేబులు మాత్రం నింపుతున్నాయి. రేషన్ బియ్యం పక్కదారి పడటం కాదు రాష్ట్రాలు దాటిపోతున్నాయి.టన్నులకొద్దీ అక్రమంగా రేషన్ బియ్యం ఆంధ్ర రాష్ట్రానికి తరాలిపోతున్నాయి.మూడు రోజుల క్రితం ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బండిపై రేషన్ బియ్యం రెండు బస్తాలు వేసుకొని వెళ్తుండగా కోదాడ మండలం కాపుగల్లు గ్రామ శివారులో కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.అతను జగ్గయ్యపేట మండలం అన్నారం గ్రామానికి చెందిన వ్యక్తిగా తేలింది. రెండు బస్తాల రేషన్ బియ్యం 90 కేజీలుగా పోలీసులు గుర్తించారు. వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు తమదైన శైలిలో సదరు వ్యక్తిని విచారిస్తే అసలు విషయం బయటకు పొక్కాడు....తీగ లాగితే డొంక కదిలింది. తెలంగాణ రాష్ట్రం నుండి రేషన్ బియ్యం ఆంధ్రకు టన్నుల కొద్దీ తరలిపోతున్నాయి. విచారిస్తే తాను కొన్న బియ్యం జగ్గయ్యపేట మండలం వ్యక్తికి అమ్ముతున్నానని చెప్పాడు. పోలీసులు ఆ వ్యక్తిని తీసుకొని వచ్చి విచారించగా తానుఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నర్సింహారావు అనే వ్యక్తికి బియ్యం అమ్ముతున్నానని చెప్పాడు. దీంతో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రానికి చెందిన పోలీసులు వెళ్లి తనిఖీలు చేయగా.... 1284 బస్తాలు సుమారు 65 టన్నుల రేషన్ బియ్యం దొరికింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 32 1/2 టన్నుల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడు నరసింహారావు పరారీలో ఉన్నాడు.

## నిర్దేశిత గడువు లోగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి


**వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**జగిత్యాల, జూలై 09(నినాదం న్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు అవసరమైన మేర మొక్కలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటిం టికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మహిళా శక్తి కార్యక్రమంలో ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదుక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, మహిళా సంఘాల చే విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టడం నిర్వహించామని, ప్రస్తుతం క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 936 నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని, వీటిలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి , అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, రూ. 2.5 లక్షల బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు.జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, క్యాంటిన్ లలో నాణ్యమైన పదార్థాలు వినియోగించాలని సూచించారు. మహిళా శక్తి కింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా ల ద్వారా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వీలైనంత మేర మహిళలను మహిళ సంఘాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర నూతన మహిళా సంఘాల ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా సంఘాల జిల్లా సమాఖ్య సమావేశం, మండల సమాఖ్య సమావేశాలు రెగ్యులర్గా నిర్వహించాలని ఆదేశించారు.స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానకాలం ప్రారంభమై మంచి వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్‌లో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మల్లేరియా కేసుల వ్యాప్తి అరికట్టాలని,స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రఘువరన్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు

- సర్వేనెంబర్ 629లో ఉన్న ఆరు ఎకరాల భూమి ఎవరిది
- అధికారులు స్పందించకుంటే ప్రభుత్వ భూమి హం ఫట్
- అధికారుల అండదండలతోనే భూ కబ్జాకు రంగం సిద్ధం
- రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో జరుగుతున్న భూదందా



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణ నడిబొడ్డున ఉన్న సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పటి రెవెన్యూ అధికారుల అండదండలతో కోట్లాది రూపా యల విలువైన భూమి కబ్జాకు రంగం సిద్ధమైంది. జిల్లాలోని అతిపెద్ద మున్సిపాలిటీగా పేరుపొందిన జమ్మికుంట పట్టణం లోని సర్వే నెంబర్ 629లో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురై ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తి చేతుల్లో బందీగా ఉన్నది. ఈ భూమిపై గత వారం రోజులుగా నినాదం జరుపుతున్న సర్వేలో నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే జమ్మికుంట పట్టణంలోని సర్వేనెంబర్ 629 లో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి తన స్వాధీనంలోకి తీసుకొని ఈ స్థలం నాదే ఆ భూమి పై సర్వహక్కులు నావే అంటూ తన ఆధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఆ భూమిపై ఎవరికి హక్కు లేదని తానే కోర్టు లో పిటిషన్ కూడా దాఖలు చేసిన ఘటన ఇక్కడ ఉన్నది. ఒక గుంట కాదు ఎకరం కాదు ఏకంగా ఆరు ఎకరా ల భూమిని కబ్జా చేసి తన ఆధీనంలో ఉంచుకొని తనకు అడ్డు వచ్చిన అధికారులను సైతం డబ్బుతో కొనుగోలు చేసి అన్నీ తనకు అనుకూలంగా మార్చుకొని ఈ భూమి పూర్తిగా తన సొంతం కావడానికి అన్ని రకాల ఏర్పాటు చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ భూమి తగాదా కోర్టులో ఉన్నప్పటికీ కోర్టు నుండి ఎటువంటి అనుమతులు రానప్పటికీ ఈ స్థలం నాదే అంటూ ఆ స్థలం లో వ్యవసాయం చేస్తూ తన ఆధీనంలో చుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఒక నిరుపేద సామాన్యుడు 60 గజాల స్థలం కావాలంటే ఇవ్వడానికి సవా లక్ష కొర్రీలు పెట్టే అధికారులు ప్రజా ప్రతినిధులు ఒక వ్యక్తికి ఏకంగా సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పజెప్పి ఏమీ తెలియనట్టు ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయంపై గత మూడు రోజుల నుండి జరుగుతున్న పరిణామాలపై జమ్మికుంట తహసిల్దార్ ను వివరణ కోరగా 629 సర్వేనెంబర్ లో ఉన్న ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదే అని దీనిపై కోర్టులో విచారణ జరుగుతుందని విచారణ పూర్తయ్యే వరకు అందులో ఎవరు ఉన్న నేరస్థులే అవుతారని ఎవరైనా ఆ భూమిని కబ్జా చేసినట్లయితే వారికి నోటీసులు పంపి చర్యలు తీసుకుంటామని చెప్పడం కొసమెరుపు. ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని తన కబంధహస్తాలలో బంధించి తనకేం తెలియనట్టు నటిస్తున్న ఆ ప్రైవేటు వ్యక్తిపై ఇప్పటికే గతంలో పనిచేసిన కొంతమంది ఎమ్మార్వోలు అతనికి సహకరించకపోవడంతో ఆ భూమి ఇంకా అలాగే ఉంది. కానీ అందరూ అధికారులు ఒకే రకంగా ఉండరు కదా ఒక అధికారి ఆ ప్రైవేటు వ్యక్తికి సహకరించి సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పనంగా అతనికి అందించడానికి తన వంతు కృషి చేసి ఆ వ్యక్తికి అనుకూలంగా రిపోర్టు తయారు చేయడం తో ఆ ప్రైవేటు వ్యక్తి ఆ భూమి నాదే అంటూ ధీమాగా ఉన్నాడు. కానీ అతని దూరదృష్టం ఏంటంటే గతంలో తప్పు చేసిన అధికారి తయారు చేసిన నివేదికలు ఏసీబీ అధికారుల చేతులోకి వెళ్లడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. ఆ స్థలం నాదే అంటూ ఆ వ్యక్తి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా గతంలో ఇక్కడ పనిచేసే పైన ఒక రెవెన్యూ అధికారి ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కార్యాలయంలో పనిచేస్తూ ఆ ప్రైవేటు వ్యక్తికి సహకరిస్తూ ఆ స్థలాన్ని అతనికి అప్పగించడానికి అతని స్థాయికి మించి ప్రయత్నం కొనసాగిస్తున్నాడు. ఇదే నిజమైతే సుమారు 60 కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కానున్నది. దీనిపై మరింత సమాచారం ఆధారాలతో సహా నినాదం దినపత్రిక మరో రెండు రోజుల్లో పూర్తి కథనంతో ప్రజల అందిస్తుంది. 60 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని కాపాడడంలో నినాదం దినపత్రిక ప్రధాన భూమిక పోషిస్తుంది. ఇప్పటికే ఇలాంటి కథనాలు రాస్తున్న నినాదం దినపత్రిక రిపోర్టర్కు ప్రజల నుండి విశేష స్పందన లభి స్తుంది. ఎంతోమంది లబ్ధిదారులు కనీసం నిలువ నీడలేని పేద కుటుంబాలు ఫోన్లు చేస్తూ మీకు అండగా మేముంటాము మాకు అండగా మీరు ఉండండి అంటూ ప్రోత్సహిస్తున్నారు. మరో రెండు రోజుల్లో 60 కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమి అధికారుల అండదండలు ఎంతవరకు ఉన్నాయి ఎవరెవరు సహకరిస్తున్నారు అన్న పూర్తి వివరాలతో సాక్షాదారాలతో పట్టణ ప్రజల ముందుకు నినాదం తన కలంతో ప్రభుత్వ భూమిని కాపాడడానికి తన ప్రయత్నం కొనసాగిస్తుంది.

FORM NO.3 [See Regulator-15(1)(a))
**IN DEBTS RECOVERY APPELLATE TRIBUNAL AT KOLKATA**
9, Old Post Office Street, 7th Floor, Kolkata - 700001
**MISC. APPEAL NO. 39 OF 2024.**

STATE BANK OF INDIA — Applicant
Versus
M/S. CHOICE PRECITECH INDIA PVT LTD AND OTHERS — Respondents

1) **M/s. Choice Precitech India Pvt. Ltd. Rep. by Managing Director,** H.No. 8-7-177/48/10/1/D, 1st Floor, Swarnadhama Nagar, Old Bowenpally, Secundrabad-500011.
2) **Sri B. Narayana Murthy son of Late Sri Seeramulu,** H.No. 8-7-177/48/10/1/D, 1st Floor, Swarnadhama Nagar, Old Bowenpally, Secundrabad-500011.
3) **Smt. B. Sudha Murthy wife of B. Narayan Murthy,** H.No. 8-7-177/48/10/1/D, 1st Floor, Swarnadhama Nagar, Old Bowenpally, Secundrabad-500011

**SUMMONS**

1. WHEREAS the appellant has filed an appeal U/S 20 of THE RECOVERY OF DEBTS AND BANKRUPTCY Act, 1993 [ACT 51 OF 1993 against the order passed by the Ld. Presiding Officer, DRT-2, Hyderabad, and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 a.m.** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **12.08.2024** to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. Your should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader / Advocate duly instructed.
4. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceedings with be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **5th day of July, 2024.**

Sd/- Signature of the officer
Authorized to issue Summons

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
జవహర్ నగర్ బ్రాంచ్ (26041), చిరునామా: మెయిన్ రోడ్, ఎక్స్-సర్వీస్‌మెన్ కాలనీ, బాలాజీనగర్, జవహర్‌నగర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500087.
ఇ-మెయిల్ ఐడి: ubin0826049@unionbankofindia.bank

**స్వాధీనతా ప్రకటన**
రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జవహర్ నగర్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 15.04.2024** ప్రకారము రుణగ్రహీతలు: **ఎలగోని శేఖర్, తండ్రి: వై దాస్,** ఇం.నెం. 7-1-175, ప్లాట్ నెం. 4ఎ, సర్వే నెం. 157, 164 & 165 భాగములు, సాయి బాబా నగర్ కాలనీ, రాంపల్లి గ్రా॥ & గ్రా॥ పంచాయతీ, కీసర మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-501301 మరియు **శ్రీమతి వై. మమత, భర్త: ఎలగోని శేఖర్,** ఇం.నెం. 7-1-175, ప్లాట్ నెం. 4ఎ, సర్వే నెం. 157, 164 & 165 భాగములు, సాయి బాబా నగర్ కాలనీ, రాంపల్లి గ్రా॥ & గ్రా॥ పంచాయతీ, కీసర మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-501301 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 13,62,443.00 (రూపాయలు పదమూడు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల నలభై మూడు మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **05 జూలై, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జవహర్‌నగర్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 13,62,443.00 మరియు** దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
**స్థిరాస్తి వివరణ:** ఎస్.ఆర్.ఓ. కీసర క్రింద మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, రాంపల్లి గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ వద్ద సర్వే నెంబ. 157, 164 & 165 భాగములోని 218.77 చ॥గ॥లు లేదా 182.89 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 4ఎలో నిర్మించబడిన ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణము 984 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన నివాస గృహము ఇం.నెం. 7-1-175 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** బిక్షపతి యొక్క భూమి, **దక్షిణం:** 25' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 3బి, **పడమర:** ప్లాట్ నెం. 5బి.

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 05.07.2024,
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## జమ్మికుంటలో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణం లోని స్పందన అనాధ శరణాలయంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ నాయకుడు, సామాజిక ఉద్యమ కార్యకర్త అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక స్పందన అనాధ శరణాలయం లో పిల్లలతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు ఫ్రూట్స్ బ్రెడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన బాల్యం నుండి ఎదుర్కొన్న కష్టాలను అనుభవించిన బాధలను తనను ఉద్యమాల వైపు నడిపించిన ఎన్నో కష్టాలను అధిగమిస్తూ ప్రజల క్షేమం కోసం అనుక్షణం పరితపించారని, కరోనా కాలంలో మానవసేవే మాధవసేవ అంటూ నేను సైతం ప్రజల కోసం గిరిజన తండాలను స్వయంగా వారి యోగక్షేమాలను తను దగ్గరుండి వారికి సహకరించిన తీరు అమోఘం అన్నారు , వారు(సీతక్క ) ఆయురారోగ్యాలతో కలకాలం క్షేమంగా ఉండి ప్రజలకు ఇంకా మరెన్నో సేవలు అందించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్న అన్నారు, ఈ కార్యక్రమంలో మేక మల్ల రత్నం , సీనియర్ జర్నలిస్ట్ రమేష్ బాబు, రాకేష్, సాయి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE:MEDCHAL-MALKAJGIRI DISTRICT:AT: MALKAJGIRI.**

O.S. No. 668 of 2024

**Between :**
(1).Smt.SHANTHI MATHA SHAIK, W/o.Late. KABEER DAS SHAIK, aged about 74 years, Occ: House Wife,R/o.H No.6-2-26, KEESARA DAYARA, KEESARA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State-501 301.

(2).Smt. SHAIK ANJALI DEVI, W/o. SHAIK SEKHAR BABU, D/o.Late. KABEER DAS SHAIK, aged about 46 years, Occ: House Wife, R/o.H No.6-2-26, KEESARA DAYARA, KEESARA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State-501 301.

(3).Sri. SHAIK SHIVA RAMA KRISHNA, S/o. Late. KABEER DAS SHAIK, aged about 43 years, Occ:Pvt.Employee, R/o.H No.6-2-26, KEESARA DAYARA, KEESARA MANDAL, Medchal-Malakajgiri District, Telangana State-501 301.
… PLAINTIFFS

**AND**
(1).THE TAHSILDAR, KEESARA MANDAL, Medchal-Malakajgiri District, Telangana Stat-501 301.

(2). ALL CONCERNED
...DEFENDANTS

To
ALL CONCERNED

Please take notice that the above suit filed by the Plaintiffs to DECLARATION OF LEGAL HEIRS that the Plaintiffs are LEGAL HEIRS/ SUCCESSORS/SURVIVING LEGAL REPRESENTATIVES of the deceased Late Sri. SHAIK KABEER DAS, S/o. Late Sri.SHAIK NAGOOR SAHEB. The above suit is posted to 22-07-2024 for your appearance. If any person or persons having any objection in respect of the above claim, are hereby directed to appear either in person or through pleader with defense if any at 10-30 a.m on the above said date before the above said Hon'ble Court, failing which the case will be heard and determined ex-parte.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

P.P.RAJU
Advocates
LIGH-489, H.B Colony,
Moula-Ali, Hyderabad-500 040.
Cell No.9866456223
COUNSEL FOR THE PLAINTIFFS

## సంపాదకీయం

# ఎంతకాలమీ ప్రజా వంచన !

వికసిత భారత్ పేరుతో ఇక ఎంతోకాలం అద్భుత ప్రసంగాలనే చేయలేం. రష్యా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ అక్కడా.. భారత్ వెలిగిపోతోందని మాట్లాడారు. బ్రహ్మాండగా అభివృద్ధి చెందిందని, ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. ఆర్థికంగా ఎదిగిందని అన్నారు. అనేక రంగాల్లో ముఖ్యంగా రైల్వే, విద్యుత్ రంగాల్లో అద్భుత ప్రగతిని సాధించామని అన్నారు. నిజంగానే అభివృద్ధి చెందితే ప్రజల బతుకులు ఎందుకు దౌర్భాగ్యంగా ఉన్నాయో తెలుసుకోలేకపోతున్నారు. రూపాయి ఎందుకు బలహీనపడుతుందో చెప్పడం లేదు. నిరుద్యోగుల ఆక్రందనలు ఎందుకు పట్టించుకోవడం లేదు. ధరలు అందకుండా పోతున్నా ఎందుకు చర్యలు కోవడం లేదు. ఇవన్నీ దాచి భారత్ పరుగులు పెడుతుందని, అభివృద్ధితో దూసుకుపోతుందని ఎలా చెప్పగలుగుతున్నారు. సొంత డబ్బా కొట్టుకోవడంతోనే అమృత కాలం సాగుతోంది. ప్రజలు సజావుగా.. సక్రమంగా బతకడానికి అవసరమైన పరిస్థితులు ఉంటేనే ప్రజలు అమృతకాలం గొప్పదని భావిస్తారు. కాలం మంచిగా ఉండాలంటే పాలకుల్లో చిత్తశుద్ధి ఉండాలి. ప్రజలకు మేలు చేయాలన్న తపనా ఉండాలి. ప్రజలకు బతుకుపై భరోసా కల్పించేలా పాలకుల విధానాలు కూడా ముఖ్యం. ఇవన్నీ ఉంటే ప్రజలు మరింత కష్టపడగలరు. దేశ అర్థిక పురోభివృద్దిలో తమ చెమటను రంగరించగలరు. ముందుగా ఈ దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలి. కులాలకతీతంగా అభివృద్ధి సాగాలి. కులాల ఆధారంగా పేదరికాన్ని నిర్ధారించ లేమని గుర్తించాలి. కులగణన అంటున్న వారు...భారత్‌ను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను పటిష్ఠం చేస్తున్నారని భావించాలి. ఈ విషయంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి. కులమతాలు అవసరం లేదంటున్న రాజకీయ నాయకులు ఈ విషయంలో ద్వంద్వ నీతిని పక్కన పెట్టాలి. ఒకేదేశంలో ఒకే చట్టం ఉండాలి. అది ఎవరికైనా ఒకే విధంగా ఉండాలని కోరుకోవాలి. ఆధునిక ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ ఉమ్మడి పౌరస్మృతి ఉండడం వాంఛనీయమే. సమాజంలో ఏ వర్గమైనా ఇవాళ వెనకబడి ఉండడానికి, కొద్ది మంది చేతుల్లో సంపద కేంద్రీకృతం కావడమే కారణంగా చూడాలి. ఈ అసమనాతలను తొలగించేలా పాలనా పరమైన చర్యలు తీసుకోవాలి. 50 శాతం సంపద కేవలం మూడు శాతం జనాభా చేతుల్లో ఉండడం వల్ల పేదలు మరింత పేదులగా మారారు. అత్యధిక జనాభా రెండుపూటల భోజనం చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నదని గుర్తించడం లేదు. అన్న ధాన్యాలు పండుతున్నా పస్తులు ఉండాల్సిన ఖర్మ పడుతోంది. పేదరికం, అత్యాచారాలు, అవమానాలు, అణిచివేత ఈ దేశంలో సర్వసాధారణ విషయాలుగా మారయి. ఈ దేశంలో నిరుపేదలైన ఆదివాసులు చిన్నచిన్న నేరాలపై ఏళ్లతరబడి బెయిలు లేకుండా జైళ్లలో మగ్గు తున్నారు. ప్రధాని మోదీ పదేపదే మరో పాతిక సంవత్సరాల అమృత కాలంలో తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు వికసిత భారత్ అంటూ కొత్త నినాదాం ఎత్తుకున్నారు. దేశం ఎలా ఉండాలో చెబుతున్నారు. తీసుకుంటున్న చర్యలు ఎలా సాకారం కాబోతున్నాయో చెబుతున్నారు. కానీ దానికన్నా ముఖ్యం ప్రజలు ఈ దేశంలో స్వేచ్ఛగా బతకగలిగేలా పరిస్థితులు రావాలి. బతుకుతామన్న ధీమా కూడా ముఖ్యమే. ఉద్యోగం లేదా ఉపాధి ఎంచుకుని బతుకుతామన్న భరోసాకు తగ్గట్లుగా పరిస్థితులు కల్పించాలి. ధరలను అదుపు చేయగలగాలి. ప్రధానమంత్రిగా మోడీ ఈ దేశంలో సామాజిక, ఆర్థిక, లైంగిక, చట్టపరమైన అసమానతలపై మాట్లాడడంలో తప్పు లేదు. కానీ సామాన్యులు వీటిని పాటిస్తూనే.. బతకు దెరువు ఎలా అన్న బెంగలో ఉండరాదు. ఇకపోతే ఇవన్నీ చిత్తశుద్ధిగా అమలు చేస్తూ..ప్రజల్లో విశ్వాసం కలిగిస్తే..పాలకులను వారే అక్కున చేర్చుకుంటారు. ప్రజల మద్దతు పొందేందుకు అప్పుడు ఎత్తులు జిత్తులు వేయాల్సిన అవసరం లేదు. తగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తే తద్వారా ప్రజలను ఆకర్షించి విస్తరించగలిగిన శక్తి దానతంతట అదే సమకూరుతుంది. అప్పుడు అధికారం కోసం ఎలాంటి అనారోగ్యకరమైన చర్యలకు పాల్పడాల్సిన అవసరం ఉండదు. దేశంలో అవినీతికి, కుంభకోణాలకు పాల్పడుతున్న శక్తుల్నీ ఏకమవుతు న్నాయని విరుచుకుపడిన మోదీ, వారి భరతం పట్టడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారన్నదే అనుమానం. కాళేశ్వరంలో అవినీతి జరిగితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. జగన్, కెసిఆర్‌ల అవినీతి గురించి పదేపదే మాట్లాడుతున్న బిజెపి నేతలు ఒక్క చిన్న చర్య కూడా తీసుకోలేకపోయారు.ప్రజల్లో విశ్వాసం కల్పించే బదులు రాజకీయ అవకాశ వాదం అవలంబిస్తూ వస్తున్నారు.పార్టీలను చీల్చడం, తమకు అనుకూలంగ ఆప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం మోడీ దృష్టిలో అభివృద్ధి అవుతుందేమో. కేవలం ప్రతిపక్షాలపై మాత్రమే అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజలు ఎలా విశ్వసిస్తారన్నది కూడా గమనించాలి. అవినీతిపరులపై చర్యలు తీసుకుంటామన్న మోదీ ఉపన్యాసాలకు విలువ లేదని కూడా తేలిపోయింది. మోదీ హయాంలో బీజేపీ సైద్ధాంతిక విలువలకు తిలోదకాలు ఇచ్చింది. ఇతర పార్టీలతో పోలిస్తే బీజేపీ ఒక విశిష్టమైన పార్టీ అని చెప్పుకోలేని దుస్థితిలో ఏర్పడిరది. ఎన్నికల్లో గెలిచేందుకు ఎటువంటి దుష్కార్యాల కైనా వెనకాడదని నిరూపించుకుంటోది. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీయడం, కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడవేయడం అన్న సూత్రాల ఆధారంగానే పాలన సాగుతోంది తప్ప ..ప్రజలకు మంచి చేయడం ద్వారా పాలన సాగడం లేదని గ్రహించాలి. ప్రధాని మోడీ చెప్పినట్లు దేశం పురోగమించిందటే ఉఆధి పెరగాలి. ఉద్యోగాల కల్పనా జరగాలి. అవినీతి నేతలను బొక్కలో తోయాలి. ఇవేవీ జరగడం లేదంటే.. మోడీ మాటల్లో నిజం లేదని గుర్తించాలి. ఇదే వికసిత భారత్ అనుకుంటే చేసేదేమీ లేదు.

# రాహుల్ ప్రధాని కావడమే లక్ష్యమా ?

**రాష్ట్రాల సమస్యలు పక్కన పెడితే ఎలా**
**కెసిఆర్ అహంకారంపై మాత్రమే ప్రజలు ఓట్లేశారు**
**కాంగ్రెస్‌పై ప్రేమతో ఓటేయలేదని గుర్తించని కాంగ్రెస్**
**ఎపిలోనూ వ్యూహాత్మకంగా దెబ్బతిన్న కాంగ్రెస్**



హైదరాబాద్: రాహుల్ ప్రధాని కావాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్ పనిచేస్తోంది. మంచి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలన్న ఆసక్తి ఎక్కడా కానరావడం లేదు. పదేపదే రాహుల్ ప్రధాని అంటూ సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు వీరతాళ్లు వేసుకుని ఊరేగుతున్నారు. కర్నాకటలో బిజెపి అవినీతి వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తెలంగాణలో కెసిఆర్ అహంకారం కారణంగా, బిజెపి లోపాయకారి ఒప్పందం కారణంగా ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఇది జగమెరిగిన సత్యం. బిజెపి ఓ అడుగు వెనకేయడంతో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. అంతే తప్ప రాహుల్‌ను ప్రధానిని చేయడానికో, రేవంత్‌ను సిఎంను చేయడానికి ప్రజలు ఓట్లు వేయలేదు. కేవలం కెసిఆర్ అహంకారం మీద దెబ్బకొట్టేందుకు మాత్రమే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు. ఎపిలోజగన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పక్షాన షర్మిల పోరాడినా ప్రజలు నమ్మలేదు. కాంగ్రెస్ తమకు ద్రోహం చేసిందన్న భావనలో ఎపి ప్రజలు ఉన్నారు. అందుకే టిడిపి కూటమి అక్కడ భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇవన్నీ అర్థం చేసుకోకుంటే కాంగ్రెస్ మనుగడ కష్టం. కేవలం ఆరు గ్యారెంటీలు, రాహుల్ ప్రధాని అంటూ జపం చేస్తే వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకుంటుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పార్టీని మరింత పటిష్టపరిచే వ్యూహాలతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముందుకు వెళ్తుంటే దక్షిణాదిన ఆంధ్రప్రదేశ్ లో అంతర్గత కుమ్ములాటలు తలనొప్పిగా మారాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందు మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి కుమార్తె షర్మిలను అనూహ్యంగా తెరపైకి తీసుకువచ్చిన అధిష్టానానికి ప్రస్తుతం ఆమె వ్యవహార శైలి ఇరకటంలోకి లాగింది. మూడేళ్ల కిందట తెలంగాణ నా మెట్టినిల్లు, ఇక్కడే చదివా, ఇక్కడే పెళ్లి చేసుకున్నా, పిల్లలను కన్నా, చివరి వరకు ఇక్కడే ఉంటా అంటూ మూడేళ్ళ కిందట మహా ఆర్భాటంగా ఏర్పాటు చేసిన 'వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ'ని సరిగ్గా ఎన్నికల సమయానికి పాదయాత్రతో ఆమె తొక్కేశారు. అ తర్వాత సొంత అన్నపై పోరాటం చేస్తానని, మహానేత పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకువస్తా అనే మాటలతో కర్ణాటక నేతలు మధ్యవర్తులుగా షర్మిల పావులు కదిపారు. అప్పటి పరిస్థితులను ఎలా అంచనా వేశారో ఏమో కానీ, అనేక మంది సీనియర్ నేతలు ఆ రాష్ట్రంలో ఉన్న విషయం తెలిసి కుడా షర్మిలను ఏకంగా ఆంధ్రపదేశ్ కాంగ్రెస్ కమిటీ కి అధ్యక్షురాలుగా అధిష్టానం ప్రకటించింది. అంతేకాదు, తమకు దిశా, నిర్దేశం చేసే నాయకత్వం లేకుండా పదేళ్లుగా సుప్తావస్థలో ఉన్న శ్రేణులను ఉత్తేజపరచడానికి ఎన్నికల సమయంలో షర్మిల మాత్రమే సరైనట్టు అధిష్టానం ఆలోచించింది. కానీ, ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు పట్టుకున్న మరుక్షణం నుంచే షర్మిల వ్యూహాలు ఒక్కొక్కటిగా బయటకు వచ్చాయి. జగన్ కి ఆమెకు నాలుగు గోడల మధ్య జరిగిన ఘర్షణలు, కుటుంబ కలహాలను జనానికి పూస గుచ్చినట్టు చెప్పాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల వేదికలను అడ్డాగా మార్చుకున్నారు. దీనికి ఆమె చేసిన ప్రసంగాల రికార్డులే సజీవ సాక్ష్యం. కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రచారం చేస్తూ ఓట్లు అడగాల్సిన సభల్లో కేవలం అన్నయ్య జగన్ ని దోషిగా నిలబెట్టే ప్రసంగాలు, ప్రయత్నాలు చేయడం పార్టీకి తీరని నష్టం చేసిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇది తెలిసి వచ్చింది. వైఎస్ లెగసీని తాను సొంతం చేసుకునేందుకు ఇప్పుడు ప్రయత్నాలు మొదలు పెట్టారు. వైఎస్ జయంతి ద్వారా అందిరినీ పిలిపించి మాట్లాడారు. ఇకపోతే షర్మిల కుటుంబ వ్యవహారాలు తెలుసుకుందామనే తాపత్రయం అప్పట్లో సామాన్య జనంలోనూ కనిపించింది. ఏ సభలో జగన్ పై ఎలాంటి కొత్త విషయాన్ని వెల్లడిస్తుందో అన్న ఆసక్తి సైతం ప్రజల్లో పెరగడం విశేషం. బహుశా విషయాలు తెలుసుకోవడానికే కాబోలు ఆమె సభలకు అశేషంగా జనం కూడా వచ్చారనే వాదనలు కూడా రచ్చ బండల వద్ద వినిపించాయి. వైఎస్ ఆశయాలను, కాంగ్రెస్ పార్టీ హామీలను సమర్ధవంతంగా ప్రజల్లోకి ప్రజల వద్దకు తీసుకువెళ్లక పోవడం ఫలితంగానే మొన్నటి ఎన్నికల్లో ఆంధ్రా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేక పోయిందనే విశ్లేషణలు వస్తున్నాయి. చివరకు షర్మిల కూడా సొంత గడ్డపై ఓటమిని చవి చూశారు. కనీసం వైఎస్ ఆత్మగా పేరున్న కెవిపి రామచంద్రరావుకి సభా వేదికలపై సముచిత స్థానం కల్పించి ఉంటే ఎంతోకొంత ఫలితం దక్కేదనే సూచనలు వస్తున్నాయి. షర్మిల ప్రసంగాలు మొత్తంగా జగన్‌ను దెబ్బతీయడానికి పనికి వచ్చాయి. జగన్‌ను డ్యామేజ్ చేయడానికి పనికి వచ్చాయి. అవి కూటమికి బాగా కలసి వచ్చాయి. షర్మిల కుటుంబ విషయాలను పక్కన పెట్టి, పార్టీ వ్యూహాలను జనంలోకి తీసుకువెళ్ల గలిగేలా మంత్రాంగం జరిగివుంటే కాంగ్రెస్ అబ్ది పొందేది. కనీసం ఒకటో రెండో అసెంబ్లీ సీట్లయినా వచ్చేవి.ఎన్నికల తర్వాత ఆమె ఆ రాష్ట్రంలోని పార్టీ నాయకులకు దూరం అయ్యారనే ఆరోపణలు మొదలయ్యాయి. ఇంత కాలం పార్టీ కోసం పని చేసిన సీనియర్లను సైతం పక్కన పెట్టి కొంతమంది అనుయాయులతో ఒంటెత్తు పోకడలు అవలంబిస్తోందని కొందరు నేతలు అధిష్టానానికి ఫిర్యాదు కూడా చేయడం గమనార్హం. అధిష్టానం ఏర్పాటు చేసిన కమిటీలను రద్దు చేస్తున్నట్టు షర్మిల ప్రకటించడంతో రాజుకున్న నిరసన సెగ డిల్లీ పెద్దలకు అంటుకుంది. పార్టీలో క్రియాశీలకంగా ఉన్న వారిని పిలిచి మాట్లాడడం జరగడం లేదు. అందరినీ కూడగట్టి బలంగా నిలబడే ప్రయత్నాలుచేయడం లేదు. ఇదిలా ఉంటే, గత ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయానికి షర్మిల నైతిక బాధ్యత వహించాలని ఆంధ్రా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆమె సొంత నిర్ణయాల వల్ల భవిష్యత్తులో పార్టీకి మరింత తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కూడా కొందరు పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, శివ కుమార్ ల దృషికి తీసుకువెళ్ళారు. కొద్ది రోజులుగా ఇలాంటి అంతర్గత కుమ్ములాటలు మరీ అధికమయ్యాయి. ఇలాంటి చర్యలతో పార్టీ మనుగడ సాగించదని గుర్తించాలి.

## భూసార కేంద్రాల తీరు అస్తవ్యస్థం

విశాఖపట్టణం : సిబ్బంది కొరతతో భూసార పరీక్షా కేంద్రాలు నిస్తేజంగా మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల్లో భూసార పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏటా జనవరి నుంచి మే నెలాఖరు వరకు మాత్రమే భూసార పరీక్షలు చేస్తుంటారు. మిగిలిన సమయంలో భూసార పరీక్షలు పెద్దగా జరగవు. అంతేకాకుండా గత ఏడాది నుంచి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, ఆ గ్రామంలో ఉన్న అన్ని సర్వే నంబర్లలోని భూముల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో నామమాత్రంగా ఉన్న సిబ్బంది పైలట్ గ్రామాల్లో మాత్రమే భూసార పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో నాలుగు కేంద్రాలు వుండగా, ఒక్క అనకాపల్లిలో మాత్రమే భూసార పరీక్షలు జరుగుతున్నాయి.

## విరాట్ క్లబ్‌పై పోలీస్ కేసు

బెంగళూరు : స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కి చెందిన పబ్‌పై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా దానిని నిర్వహిస్తుండటంతో ఈ చర్యలు తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో కోహ్లికి చెందిన వన్8 కమ్యూన్‌తో పాటు మరికొన్ని పబ్‌లు నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వాటినుంచి పెద్దశబ్దంతో సంగీతం వినిపిస్తోందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకే వాటికి అనుమతి ఉన్నప్పటికీ, ఆ తర్వాత కూడా నిర్వాహకులు వాటిని తెరిచే ఉంచినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు.

# 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి సాయం

**కోటీశ్వరులను చేయాలన్న సిఎం సంకల్పం**
**సీజన్‌లో 20.02 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం**
**సీజనల్ వ్యాధులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు**
**జల్లా కలెక్టర్లతో సిఎస్ శాంతి కుమారి సమీక్ష**




హైదరాబాద్ : రానున్న ఐదేళ్ళలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. వనమహోత్సవం, మహిళాశక్తి, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వ్యవసాయ సంబంధిత అంశాలు, ధరణి, ఉద్యోగుల బదిలీలు, గృహనిర్మాణం తదితర అంశాలపై నేడు జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ లో 20.02 కోట్ల మొక్కలు నాటెందుకు లక్ష్యంగా నిర్ణయించామని, దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే వరంగల్ లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో సరిపడ మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇటీవలి కాలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాల మేరకు నాణ్యమైన మొక్కలను నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. నాటిన ప్రతీ మొక్కను జియోటాగింగ్ చేయడంతో పాటు వాటి మనుగడకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో 100 శాతం ఖాళీ స్థలాలు కవర్ అయ్యే విధంగా మొక్కలు నాటేందుకు జిల్లాలోని సీనియర్ అధికారులు దత్తత తీసుకోవాలని సూచించారు. ప్లాటేషన్ సైట్లను జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల ఆర్థిక సహాయం రాష్ట్రంలో రానున్న ఐదేళ్ళలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం ద్వారా రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక బృందాలలో ఇప్పటికీ చేరని మహిళలందందరినీ చేర్పించాలని, రానున్న ఐదేళ్ళలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్య సాధనకు త్వరలోనే ఒక విధాన నిర్ణయం పత్రాన్ని విడుదల చేయనున్నట్టు సి.ఎస్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ ల తయారీ పనులను సకాలం లో పూర్తి చేసి ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. రెండో సెట్ యూనిఫామ్ ల పనులను కూడా త్వరలోనే పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల్లో ఇందిరా క్యాంటీన్ ల ఏర్పాటు ను త్వరితగతిన ప్రారంభమయ్యేలా చొరవ చూపించాలి. ఇంకా అసంపూర్తిగా గా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను రెండు వారాల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గత సంవత్సరం, ఈ నాటికి, 44 లక్షల ఎకరాల్లో నాట్లు పడగా ప్రస్తుత వానా కాలం సీజన్ లో ఇప్పటికే 50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారని అన్నారు. అన్ని మండలాల్లో సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీని జిల్లా కలెక్టర్లు ప్రతీ రోజూ పర్యవేక్షించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో రైతు భరోసా సదస్సులను నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులకు ఆయా జిల్లాలోని రైతులు, రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో అతిసార, డెంగ్యూ, మలేరియా, చికన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు సురక్షిత మార్గాలపై ప్రజలను చైతన్య పర్చడంతోపాటు, ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఇప్పటికీ, ఈ వ్యాధుల ఆనవాలు కన్పించిన జిల్లాల్లో మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో 24 / 7 పనిచేసే హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో భూ సంబంధిత వివాదాలకు సంబంధించి అందిన ధరణి ఫిర్యాదుల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. ఇప్పటికే, గత రెండున్నర యేళ్లుగా 57 వేల దరఖాస్తులకు పైగా జిల్లాల్లో పరిష్కారించారని, పెండిరగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరించ డానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంలో గణనీయమైన పురోగతి ఉందని ప్రశంసించారు. మిగిలినవి రాబోయే 10 రోజుల్లో పరిష్కరించాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా మరింత సమర్ధవంతమైన సేవలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఈనెల 20 వ తేదీ లోగా ఎట్టిపరిస్థితిలోనూ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఇప్పటికే, శాఖల వారీగా ఖాళీల వివరాలను ప్రకటించడం జరిగిందని, సంబంధిత ఫారాలను పొందిన అనంతరం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలియచేసారు. రాష్ట్రంలో దాదాపు 49 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున, ఒక్కో పాఠశాల ఏర్పాటుకు కనీసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని వెంటనే సేకరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్షిస్తూ, కేంద్ర గ్రాంటును వెంటనే పొందేందుకు గాను ఇప్పటికే పూర్తయి, ఇళ్లను పొందిన లబ్దిదారుల వివరాలను అప, `లోడ్ చేయాలన్నారు. సమీక్షలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, సెర్ప్ సిఈఓ దివ్య, మున్సిపల్ శాఖ డైరెక్టర్ గౌతమ్, లా సెక్రటరీ తిరుపతి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

(ఆధ్యాత్మిక చింతన )

# మంచీ చెడుల కలయిక మన జీవితం !

చాలామంది మనుషుల్లో మనకు ఇద్దరు కనిపిస్తారు. ఒక్క మనిషిలో ఇద్దరా... ఎలా? అవును. ఆ ఇద్దరిలో ఒకడు మంచివైపు లాగుతుంటాడు. మరొకడు చెడువైపు లాగుతుంటాడు. ఆ ఇద్దరు మనుషులకు ప్రతీకలే ఈ మంచి, చెడులు.మనిషి జ్ఞానాన్ని ఆర్జించినప్పుడు, మనసులోని చెడును బయటికి తరిమేసే అవకాశం కలుగుతుంది. అజ్ఞాని అయినవాడి ప్రవృత్తి ద్వంద్వంగా కొనసాగుతుంటుంది. అతడి ఆలోచనా విధానం అస్తవ్యస్తంగా ఉంటుంది. పరిణతి పొందని మనసు ఏదో ఆలోచిస్తూంటుంది. పైకి మాట తీరు మరోలా ఉంటుంది. ఆంతర్యంలోని ఆలోచనకు, మాటకు పొంతన ఉండదు. పైకి అతి వినయం చూపించేవాడి లోపల ధూర్తుడు తిష్ఠవేసుక్కూర్చుంటాడు. కామ క్రోధాల్లో ఏదో ఒకటి అతణ్ని ఆడిస్తూనే ఉంటుంది. అటువంటి వాణ్ని లోకం ఓసారి నమ్మినా రెండోసారి నమ్మదు.





## నియోజకవర్గంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

**- వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

**కుత్బుల్లాపూర్, జూలై 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 125 - గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ, డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను మంగళవారం నాడు కలిసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లాల్ సాహెబ్ గూడలో మునుపెన్నడూ లేనివిధంగా నీటి సరఫరా వారానికి ఒకసారి జరుగుతుందని, అదేవిధంగా డి.పోచంపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నీటి కనెక్షన్ లు అందించి నియోజకవర్గంలో నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌తో ఉజ్వల భవిష్యత్తు

**మహేశ్వరం, జులై 9 (నినాదం న్యూస్)**



అనాథ విద్యార్థిని బంగారు భవిష్యత్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌తోనే విద్య సాధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మల్లుగాని మల్లేష్ గౌడ్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించారు. పిల్లల చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శేఖర్ యాదవ్, రామస్వామి, అశోక్ గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**మహేశ్వరం, జులై 9 (నినాదం న్యూస్)**
రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ నేనున్నానని భరోసా కల్పించి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శ, ట్రస్ట్ ద్వారా రూ. 30వేలు వారి కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ భారతమ్మ నరసింహ గౌడ్ శ్వేత భూనాథ్ నాయకులు జంగయ్య రమేష్ దర్గయ్య కృష్ణయ్య భూపాల్ చెన్నయ్య బిచ్చ మధు భీమ్లా రవి అంజయ్య ముత్యాలు శ్రీను రవి మోహన్ మునేష్ బాబూలాల్ గోపాల్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)ని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, జులై 9 (నినాదం న్యూస్)**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి విజేందర్ రెడ్డిని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పార్టీ సీనియర్ ముఖ్యనేతలతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ తో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్, మూసాపేట్ మండలాల పరిధిలోని మూసాపేట్, గాజులరామారం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న సర్వే నంబర్ 348/1 గల పరికి చెరువును, హిందూ, ముస్లిం స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. భూకబ్జా లపై సమగ్ర దర్యాప్తు చేసి, భూకబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలనీ ఆయన కోరారు. దానికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని కూన శ్రీశైలం గౌడ్ కార్యాలయం ద్వారా అందిన ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ మున్సిల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి క్రిష్ణా గౌడ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులపై మేయర్ సమీక్ష

**కుత్బుల్లాపూర్ జూలై 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణారావు, ఎస్.ఈ సత్యనారాయణ, హెచ్ఎండిఏ అధికారులతో మంగళ వారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు,అనుసంధ కల్వర్టు, రోడ్ విస్తరణ పనులు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అందులో భాగంగా హెచ్ఎండిఏ అధికారులతో కలిసి బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పర్యవేక్షించి,అంగారా హోటల్ వద్ద నూతన కల్వర్టు ఏర్పాటు,ఫ్లైఓవర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, లింక్ నిర్మాణాలు వంటి పనుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు,కాసాని సుధాకర్ ముదిరాజ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నిర్దేశిత సమయంలో లక్ష్యాలను పూర్తి చేయాలి

- మహిళా శక్తి కింద ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకునేలా చర్యలు
- పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి
- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**మెదక్ ప్రతినిధి జులై 9 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు అవసరమైన మేర మొక్కలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్‌లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా శక్తి కార్యక్రమంలో ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదుక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు , మహిళా సంఘాలచే విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టడం నిర్వహించామని, ప్రస్తుతం క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 936 నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని, వీటిలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, రూ. 2.5 లక్షల బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని, క్యాంటిన్‌లలో నాణ్యమైన పదార్థాలు వినియోగించాలని సూచించారు. మహిళా శక్తి కింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలనుప్రణాళిక అబద్ధంగానిర్వహించి ప్రజలు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాల న్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఫ్రైడే ఫ్రైడే పాటించాలని, మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడేలో పాల్గొనాలని నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమలు లార్వాలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు,నోట్బుక్స్ టెక్స్ట్ బుక్స్ వెంటనే పంపిణీ జరగాలని, జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఉద్యోగుల ట్రాన్స్ఫర్స్ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ ప్రాధాన్యత క్రమంలో వ్యవహరించాలన్నారు. తదితర అంశాలను అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మెదక్ ఆర్డీవో రమాదేవి,తూప్రాన్ ఆర్డిఓ జై చంద్ర రెడ్డి,నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





పొలం గట్టు సమస్యతో

# కొట్టుకున్న రైతులు

- ఒకరిపై ఒకరు దాడి
- ఒకరి తలకు గాయం కాగా మరొకరిని స్తంభానికి కట్టేసి కొట్టిన వైనం
- ఒకరిపై ఒకరు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**కొల్చారం, జులై 9 (నినాదం న్యూస్:)**



గట్టు సమస్యతో ఇరువర్గాలు కొట్టుకున్న ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సంగాయిపేట గ్రామానికి చెందిన ముకిరే మల్లయ్య ఒడ్డు తుంగని మల్లయ్య పొలంలో కూలింది. దీంతో హద్దులు దాటుతున్నావంటూ పొలం వద్దే వాదులాడుకుని ఒకరికొకరు పిడిగుద్దులతో ఘర్షణకు దిగారు. కాగా విషయం తెలుసుకున్న ముకిరే మల్లయ్య కొడుకు నరసింహులు పొలం వద్దకు వెళ్లి తన తండ్రిని తీసుకుని రంగంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న క్రమంలో తుంగని మల్లయ్య అతని కొడుకు బాలరాజులు అడ్డగించి ఘర్షణకు దిగారు. ఇరు వర్గాలు కర్రలతో దాడులు చేసుకుంటున్న క్రమంలో తుంగని మల్లయ్య తలకు రక్తపు గాయమైంది. దీంతో ఆగ్రహించిన తుంగని మల్లయ్య కొడుకు బాలరాజు ముకిరే మల్లయ్య కొడుకు నరసింహులును రోడ్డు పక్కన ఉన్న ఫాస్ట్ ఫుడ్ రేకుల షెడ్డు పైపుకు తాడుతో కట్టేసి దొడ్డు కర్రతో ఇష్టా రీతిన కొట్టాడు. ఈ దృశ్యాన్ని జీర్ణించుకోలేని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి వారిని విడిపించారు. ఎస్సై మహమ్మద్ గౌస్ ఏఎస్ఐ తారా సింగ్ లు ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. తలకు రక్తపు గాయమైన తుంగని మల్లయ్యను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా గాయానికి ఎనిమిది కుట్లు వేసి చికిత్స పొందుతున్నాడు. ఇరువర్గాలు ఒకరిపై మరొకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. ఎస్సై మహమ్మద్ గౌస్ ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో

**కొల్చారం, జూలై 9 ( నినాదం న్యూస్):**
మండల పరిధిలోని సంగాయి పెట్, రంగంపేట,తుక్కపూర్, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమ పనితీరును మంగళవారం ఎంపీడీవో లక్ష్మీనరసింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వర్షాకాలంలో ప్రజలు తీసుకునే జాగ్రత్తల గురించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. వర్షాలు పడకముందే రోడ్లు,మురికి కాలువలు శుభ్రం చేసుకోవాలనీ, బ్లీచింగ్ పౌడర్ గ్రామ పంచాయతీ నందు నిలువ ఉంచాలని, మురికి ఉన్న ప్రదేశంలో బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, అలాగే ప్రతి గ్రామ పంచాయతీ నందు సుమారు 500 నుండి 1000 ఆయిల్ బాల్స్ తయారు చేసుకొని సిద్దంగా ఉంచుకోవాలని, అన్ని మంచినీటి సరఫరా ట్యాంకులు ప్రతి శుక్రవారం శుభ్రం చేయిస్తూ క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనరసింహులుతో పాటు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు నగేష్, నాగరత్నం, స్వాతి ప్రియా, సిబ్బంది పాల్గొన్నారు.



జీడిమెట్ల పారిశ్రామికవాడ పైప్‌లైన్ రోడ్‌లో

## చేపల దాణ తయారీలో అగ్ని ప్రమాదం

**- ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది**

**కుత్బుల్లాపూర్, జూలై 9 (నినాదం న్యూస్)**
మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడ సుభాష్ నగర్ డివిజన్ పైప్ లైన్ రోడ్‌లో గల శ్రీలక్ష్మి ఇండస్ట్రీ చేపలు, రొయ్యల దాణ నిలువ గోదాం, దాణ తయారీ కంపెనీలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సమన్వయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి రెండు గంటల శ్రమ పడాల్సి వచ్చింది. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు తెలిపారు. కంపెనీ నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు.



ప్రమాదాలకు నిలయంగా

## దుర్గా భవాని నగర్ రహదారి

**- గుంతల మయంగా రోడ్డు**
**- మరమ్మత్తులు చేయండి అంటూ ప్రజల విజ్ఞప్తి**

**మహేశ్వరం, జులై 9 (నినాదం న్యూస్)**
రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని దుర్గాభవాని నగర్‌లోని ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డుపై గుంతలు ఉండడంవల్ల ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి ఈ రోడ్డు మరమ్మత్తులకు నోచుకోకపోవడం వల్ల చంపాపేట్ డివిజన్ దుర్గ భవాని నగర్ కాలనీ ప్రజల అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డుకు మరమత్తులు చేయండి మహాప్రభో అంటూ దుర్గ భవాని నగర్ కాలనీ ప్రజలు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోతుందని కాలనీ ఆరోపిస్తున్నారు. అధికారులు కార్పొరేటర్ ఎలాగూ పట్టించుకోలేదు... పోనీ స్పెషల్ ఆఫీసర్ల హయాంలోనైనా అభివృద్ధి జరుగుతదా అంటే అది కూడా ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు ను మరమ్మత్తులు చేయకపోవడం వలన నిరంతరం ఏ 'ఒక ప్రమాదం జరుగుతుందని, అసలే వర్షాకాలం... గో తుల్లో నీరు నిలిచి గోతులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా రాత్రి వేళలో ఈ రోడ్డు ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణ మే సంబంధిత ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్ అధికారులు స్పందించి ఐ.ఎస్. సదన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారి నుండి కాలనికి వచ్చే రోడ్డును మరమ్మత్తులు చేయాలని ప్రజలు సంబంధిత కార్పొరేటర్ అధికారులను కోరుతున్నారు.




## బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటా

**• ఎంపీ ఈటల రాజేందర్**



**కాప్రా సర్కిల్ జూలై 9: నినాదం న్యూస్ :**
బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటానని మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. బిజెపి మహిళ మోర్చ అధ్యక్షురాలు భాగవతుల శశికళ ఇటీవల గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు, కాప్రా సర్కిల్ మౌలాలి హౌసింగ్ బోర్డ్ తిరుమల నగర్‌లో తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం రోజు మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ భాగవతుల శశికళ ఇంటికి వెళ్లి పరామర్శించారు. బిజెపి కార్యకర్తలకు ఎవరికి ఏ ఆపద వచ్చిన ఎటువంటి అవసరాలు ఉన్న ఎల్లవేళలా ఆదుకుంటామని వారు భరోసానిచ్చారు. విరిగిన ఎముకలు తొందరగా అతుక్కోవాలంటే మంచి వైద్యం చేయించుకోవాలి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్. రెడ్డి పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్**

**చేవెళ్ల జులై 09(నినాదం న్యూస్):-**



పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్‌లో బాలుడి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం చన్ వెళ్లి గ్రామానికి చెందిన కుర్వ శ్రీనివాస్ ప్రసన్నల కుమారుడు వయస్సు (11) మనిశ్వర్ ఆరవ తరగతి చదువుతున్నాడు. నాలుగు క్రితం మనీశ్వర్ అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన మహేందర్ రెడ్డి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మనీశ్వర్ డెంగ్యూ వ్యాధి సోకిందని వైద్యులు తెలుపగా మంగళవారం చికిత్స పొందుతూ విద్యార్థి చనిపోయాడని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే మా కుమారుడు చనిపోయాడని మనీశ్వర్ కుటుంబ సభ్యులు మహేందర్ రెడ్డి హాస్పిటల్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ళ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి గురై ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి మృత్తి, పై కుటుంబ సభ్యుల అభ్యంతరం మేరకు,విద్యార్థికి ఎలాంటి వైద్యం అందించారని, ఉన్నత అధికారులను, పోలీసు అధికారులను చేత విచారణ జరిపించాలని, వైద్యులు ఏం వైద్యం అందించారని తెలపాలని సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు.

సూరారం రాజీవ్ గృహకల్పలోని

## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను మార్చొద్దు

**- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డికి వినతి**

**కుత్బుల్లాపూర్, జూలై 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం రాజీవ్ గృహకల్పలో స్థానిక పేద ప్రజల ఆరోగ్య అభ్యున్నతి కోసం ప్రభుత్వము ఏర్పాటు చేసిన ప్రభుత్వ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను వేరే ప్రాంతానికి మార్చకుండా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డికి ఆసుపత్రి సిబ్బంది మంగళవారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సెంటర్‌ను మార్చకుండా తనవంతు సహకారం చేస్తానని అన్నారు. వెంటనే జిల్లా ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్‌లో మాట్లాడి యూపీహెచ్ సిని మార్పు చేయకూడదని విన్నవించగా సానుకూలంగా స్పందించి అందరితో మాట్లాడిన తర్వాతనే నిర్ణయం తీసుకొంటామని హామీ ఇచ్చినట్లు సురేష్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.





## రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : బిజెపి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 9(నినాదం న్యూస్)**
ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికీ వాగ్దానాలు అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారి పిలుపుమేరకు వేంసూర్ తహసిల్దార్ గారికి మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగానికి ఇంతవరకు రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, రైతులకు రైతు బీమా ప్రధానమంత్రి, ఫసల్ బీమా యోజనను ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా అమలు పరచాలని అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. రైతాంగానికి ఈ సమస్యలు పరిష్కరించేంతవరకు భాజపా వారి తరఫున పోరాడుతుందని హెచ్చరిస్తున్నామని మండల అధ్యక్షులు పర్సా రాంబాబు, తిరుపతిరావు, మట్టా ప్రసాద్ అన్నారు. ఈ కార్యమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, గొర్ల ప్రభాకర్ రెడ్డి, చల్లా అప్పిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## హెచ్ఎం పాషా 108 రోజుల దీక్షకు సిపిఐ మద్దతు

- వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య

**ఆళ్లపల్లి జూలై 9 నినాదం న్యూస్**



ఓల్డ్ పెన్షన్ స్కీం ,టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఎస్ జి టి లకు ఓటు హక్కు వీటి సాధన కోసం జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేస్తున్న 108 రోజుల ఫలహార దీక్షకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆళ్లపల్లి మండల వైస్ ఎంపీపీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జాకారం హెచ్ఎం పాష చేస్తున్న దీక్ష న్యాయ సమ్మతమైనదని, ఈ డిమాండ్లను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని వారు కోరారు దీక్ష పూర్తయ్యేంతవరకు పాషకు అన్ని రకాలుగా తమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కే రహీం, మండల కో ఆప్షన్ సభ్యులు ఏఐటీయూసీ నాయకులు, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పరమ ఇమ్మానుయేల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, కుంట సహదేవ్, ఆళ్లపల్లి మండల ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు, ప్రజాపక్షం రిపోర్టర్ బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## శీతల పండుగ ఒకే రోజు జరుపుకోవడం సంతోషం

- ఎల్. హెచ్.పి.ఎస్.జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్



**సత్తుపల్లి, జులై 9 (నినాదం న్యూస్)**
తల్లాడ మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో మల్సూర్ తండా గ్రామంలో సీత్ల పండుగ లంబాడీల సాంప్రదాయం ప్రకారం మంగళవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్. హెచ్.పి.ఎస్. జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ శీతల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా సోదరులందరూ ఒకేరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పండుగ జరుపుకున్నట్టు అన్ని పండుగలు అదేవిధంగా జరుపుకోవాలని బంజారా సోదరులను కోరారు. శీతల పండుగ సందర్భంగా వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని రాష్ట్రములో ఉన్న ప్రజలు సుఖసంతోషాలాతో ఉండాలని ఆకాంక్షించారు. తండాలో ఉన్న నాయక్ కార్బారి సాతిభవానిలను పూజించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ లింగా నాయక్, మాన్సింగ్ నాయక్, బిక్కు నాయక్, యేసు నాయక్, జోగా నాయక్, చమ్మన్ నాయక్, వాలియా నాయక్, సక్రియ నాయక్, మీరు నాయక్, సైదా నాయక్, బాలు నాయక్, హుసేని బాయి, బద్రి భాయి, సైది బాయి పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధికి సహకరించండి

- ఎమ్మెల్యేకు కారేపల్లి మండల మైనారిటీల వినతి



**కారేపల్లి, జులై 09 (నినాదం న్యూస్):**
మైనార్టీల అభివృద్ధికి సహకరిం చాలని కారేపల్లి మండల మైనార్టీ నాయకులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సమక్షంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కోరుతూ మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. మండల ంలో మైనారిటీలకు సంబంధించిన (మస్జిద్, కబ్రాస్తాన్, షాదిఖానా) అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సింగరేణి మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, షాదిఖాన ఛైర్మెన్ షేక్ షఫీ, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీరప్రతప్(టోనీ), షేక్ షంశోద్దీన్, షేక్ యాకూబ్ అలీ, షేక్ తౌహీద్, యువ నాయకుడు మేదరి రాజా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి : బిజెపి

**కోడంగల్ జులై9 నినాదం న్యూస్**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండల బిజెపి నాయకులు తహసీల్దార్ కార్యక్రమంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్ధానాలు రైతు భరోసా, రైతు రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఏటా 12వేల రూపాయలు,వంటి పలు హామీలను వెంటనే అమలు చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నట్లు వారు తెలిపారు.వాటితో పాటు ప్రధాన మంత్రి పంటభీమా యోజనను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ ముదిరాజ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగం, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, రాజశేఖర్, కృష్ణ అంజన్ కుమార్, దత్తు, వెంకట్ నాయక్, రాములు, ధర్యా నాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్యంతో మన్ననలు పొందాలి

- ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలి
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదమైన వాతావరణంలో విద్యనందించాలి
- మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ పోట్రు



**కాప్రా /జవహర్ నగర్, జులై 9 నినాదం న్యూస్ :**
ప్రజలకు మెరుగైన వైద్యం అందించి మన్ననలు పొందాలని, ప్రభుత్వ దవాఖానాలకు వచ్చే రోగులకు వైద్యంపై నమ్మకం కలిగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులకు ఆదేశించారు. మంగళ వారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ దవాఖానాను పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని, సహజసిద్ధమైన డెలివరిలకు అవకా శం కల్పించాలని, కుటుంబ నియంత్రణ ఆపరే షన్లు పెంచాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ విజృంభించే అవకాశం ఉందని, బీపీ, షుగర్ మందులు నిల్వ ఉంచుకొవాలని తెలిపారు. అనం తరం హాస్పిటల్ రోగులతో మాట్లాడుతూ సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల సందర్శన... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమై విద్యాబోధన అందాలని, చదువుతో పాటు ఆటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. డిజిటల్ క్లాసులు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువు కొని తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు బోధలు అందించాలని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులకు పెద్దపీత వేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సకాలం లో హాజరు కావాలని, విద్యార్థులకు సహజ సిద్ధమైన పద్ధతిలో బోధన అందించా లన్నారు. అనంతరం 59 జీవో ద్వారా డబ్బులు చెల్లిం చారని, రిజిస్ట్రేషన్లు కావడం లేదని దీనిపై పునరా లోచన చేయాలని మేయర్ శాంతి వినతిపత్రం అందజేశారు. గబ్బిలాల్పేటలో పేద పిల్లలు ఎక్కువగా ఉన్నారని అందుబాటులో పాఠశాల లేకపోవడంతో చదువుకు విద్యార్థులు దూరమ వుతున్నారని.. ప్రైమరీ స్కూల్ కేటాయించాలని కార్పొరేటర్ మేక లలితాయాదవ్ కలెక్టర్ వినతిపత్రం సమర్పిం చారు. జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూములను పరిశీలించి కట్టుదిట్టమైన భద్రత కల్పించి భూములను కాపాడలని అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, డిడబ్ల్యూ కృష్ణారెడ్డి, కమిషనర్ తాజ్మహాన్రెడ్డి, ఎమ్మార్వో సుచరిత, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్ఎస్ఐ శ్రీలక్ష్మి, వైద్యాధికారి శుష్క వైద్యా, మున్సిపల్ తదితరులు పాల్గొన్నారు.





# కార్మికుల హక్కులను కాపాడేది ఏఐటీయూసీనే : యూసఫ్

**కుత్బుల్లాపూర్, జులై 9 (నినాదం న్యూస్)**
కార్మికుల హక్కులను కాపాడేది ఏఐటీయూసినే అని రాష్ట్ర అధ్యక్షులు ఎం. డి.యూసఫ్ అన్నారు. మంగళవారం పొట్లూరి నాగేశ్వర రావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎం. డి.యూసఫ్, మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యేసురత్నం,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడేది ఏఐటీయూసీ మాత్రమే అని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మనదే. భవన నిర్మాణ రంగం లో కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ, పారిశ్రామిక రంగంలోని కార్మికులకు అండగా వుండాలని రానున్న రోజుల్లో మన ఉద్యమాలను ఉధృత పరుచాలని తద్వారా కార్మికలోకానికి మనం అండగా నిలుస్తామని తెలిపారు. యేసు రత్నం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు నూతన జీవో ప్రకారం 25, వేల రూపాయలు జీతం ఇవ్వాలని ,నైట్ డ్యూటీలు మహిళా కార్మికులకు వేయొద్దని,అందుకు ఎల్లవేళలా ఏఐటీయూసీ కార్మికులకు అండగా వుంటుందని తెలిపారు.ఉమా మహేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు 15 వేలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని,నేడు ఎంతో మంది నిరుద్యోగులు అప్పో సొప్పో చేసి ఫైనాన్స్ తీసుకొని కార్ కొని తమ కుటుంబాన్ని పోషించుకుంటున్న క్యాబ్ డ్రైవర్లకు కూడా రేషన్ కార్డులు మంజూరు చేయాలని,భవన నిర్మాణ కార్మికులకు ఉన్నట్టే క్యాబ్ డ్రైవర్లకు కూడా లేబర్ కమిషన్ నుండి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా సమితి కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు మున్సిపల్ రంగం జిల్లా అధ్యక్షులు రాములు,గౌరవ అధ్య క్షులు రవి చందర్,హరినాథ్ రావు, మహేందర్, ఆటో యూనియన్ నాయకులు రమేష్, మహేందర్, శ్రీనివాసులు, తులసి, వెంకటరమణ, శంకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సై మృతికి కారకులైన వారిని శిక్షించాలి : సిపిఐ




**మణుగూరు జూలై 9( నినాదం న్యూస్) :**
అశ్వరావుపేట ఎస్సైగా పనిచేసిన శ్రీరాములు శ్రీనివాస్ మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని మణుగూరు సిపిఐ పట్టణ కార్యదర్శులు దుగ్గిరాల సుధాకర్ జంగం మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ పార్టీలో జరిగిన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉన్న ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ కి మృతికి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఎస్ఐ కుటుంబ సభ్యులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణుగూరులో మణుగూరులో ఎస్సైగ విధులు నిర్వహించిన సమయంలో శ్రీనివాస్ రావు సేవలు మరవలేని అని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పోలీసు శాఖలో నిజాయితీగా పనిచేసిన శ్రీనివాసరావు సిపిఐ పార్టీ తరఫున హృదయపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని వారు అన్నారు. వేధింపులకు గురిచేసి పోలీస్ శాఖ లోనే కొంతమంది అధికారులు ఆయన మృతికి కారకులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. ఎస్సై శ్రీనివాస్ ఒక నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని పోలీస్ శాఖలో ఎస్సైగా ఉద్యోగం సంపాదించారు. దళితుడనే చిన్న చూపుతో పోలీస్ శాఖలను పనిచేస్తున్న ఉన్నతాధికారులు ఆయనని వేధింపులకు గురి చేస్తూ మరణాన్ని కారణమైన వారిని వదిలిపెట్టకూడదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారి కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తోటా రమేష్ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కే రాయుడు ఆదరణ రాములు కొత్తపెల్లి సీతారాములు శ్రీ రామాంజనేయులు రంగు ఆంజనేయులు పాల్గొన్నారు.

## వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి : డిఎస్పి

**మణుగూరు జూలై 9 (నినాదం న్యూస్) :**
వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి రవీంద్ర రెడ్డి సూచించారు. మణుగూరు మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాలైన రాయి గూడెం కమలాపురం అనంతరం గ్రామాలను మంగళవారం మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి సిఐ సతీష్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీంద్ర రెడ్డి కమలాపురం గ్రామంలో పర్యటించి ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో గోదావరి కి భారీగా వరద నీరు వస్తుందని ప్రజలుచేపల పేరుతో సాహసం చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గోదావరి వరదల్లో కొట్టకొచ్చే కలప కోసం సాహస వీరుడు లాగా నదీ ప్రవాహక ప్రాంతంలో వెళ్లకూడదని ఆయన హెచ్చరించారు. గోదారి పరివాహ ప్రాంతాల్లో ఉండే జాలర్లు కూడా అప్రమత్తంగా ఉండాలని వరద సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని సాహసాలు చేయవద్దని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలతో గ్రామాల్లోకి వరద నీరు చేరుతుందని రహదారులు ఇంటి చుట్టూ చిత్తడి చిత్తడిగా ఉండకుండా నీరు నిలవకుండా వెళ్ళిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచి సంబంధిత శాఖలో పనిచేస్తున్న కార్మికుల కు విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లో గోదావరి వరదల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని డిఎస్పి హెచ్చరించారు. సమావేశంలో సిఐ సతీష్ కుమార్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సీతల భవాని వేడుకలు

-తండాలలో అంబురాన్నంటిన సీత్లా సంబురంలు

**ఖమ్మం జులై 09,(నినాదం న్యూస్):**
ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలం లోని పాపటపల్లి గ్రామ తండాలలో సీత్లా పండుగ సంబురాలు గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సీత్లా సంబురం అంబురాన్నంటింది. మంగళవారం అట్టహాసంగా తండాల్లో సీత్లాభవాని వేడుకలు జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎంపీపీ భూక్య గౌరీ లాలు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు తో కలిసి కాసేపు ఆట పాటలతో సందడి చెయ్యగా,తండాలలో సీత్లా పండుగ జరుపుకుంటున్న గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బోడ వీరన్న, తెలంగాణ గిరిజన సమైఖ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి, హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయగా ఈ సందర్భంగా బోడ వీరన్న మాట్లాడుతూ గిరిజనులు తమ సంస్కృతీ సంప్రదాయలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఏటా ఆషాఢమాసంలో గిరిజనులు పాడిపంట, పశుసంపద చల్లగా ఉండాలని సీత్లాభవానికి పూజలు చేయడం ఏడాదికోసారి జరుపుకునే సీత్లా ఉత్సవాల నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో ఉండే గిరిజనులు పెద్ద సంఖ్యలో తండాలకు తరలివచ్చారు. దీంతో తండాల్లో ఊరేగింపుగా తండా సమీపంలోని సీత్లా మాత దేవాలయం వద్దకు చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తమను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, జీవాలకు రోగాలు రాకుండా చూడాలని సీత్లా మాతకు పూజలు చేసి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటరమణ లాలు, బోడ రమేష్,భాస్కర్, భూక్య శంకర్, రామకృష్ణ, రాంబాబు, వినయ్, బానోత్ శ్రీను, వీరన్న, సుధాకర్,భాస్కర్, ప్రసాద్, లాల్ సింగ్ రాములు రామ్మూర్తి, బద్రు సక్రు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## ఉప్పొంగిన్న.. జల్లేరు, పుణ్యపు వాగులు



**ఆళ్లపల్లి జూలై 9 నినాదం న్యూస్**
మండల వ్యాప్తంగా సోమవారం, మంగళవారం జోరు వర్షం కురిసింది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు, వాగుల్లోకి భారీగా నీరు చేరుతున్నది. మర్కోడు పరిధిలోని జల్లేరు వాగు, మండల కేంద్రం నుండి కొత్తగూడెం వెళ్లే మార్గం మధ్యలో పుణ్యపువాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. పుణ్య పువాగుకు హై లెవెల్ వంతెన లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో గంటల తరబడి జగదిగ్బంధంలో చిక్కుకుపోయారు. కాస్త వాగు తగ్గుముఖం పట్టాక వాహనదారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకొని వాగుని దాటారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఇమ్మానియేల్ ఎన్నిక

**ఆళ్లపల్లి జూలై 9 నినాదం న్యూస్**



అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలోని దుమ్ముగూడెం మండలం గంగోలులో జరిగిన మహాసభలో ఆళ్లపల్లి మండల సిపిఐ నాయకులు సహాయ కార్యదర్శి పరమ ఇమ్మానియేల్ అఖిల భారత రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా సిపిఐ జిల్లా కమిటీ కార్యదర్శి షాబీర్ పాషా ఎన్నుకున్నారు. తదనంతరం ఇమ్మానియేల్ కు అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షులు వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య,సిపిఐ నాయకులు, ధన్యవాదాలు తెలిపారు.

## మీసేవా కేంద్రాల్లో దోపిడి అరికట్టండి

- కాప్రా ఎమ్మార్వోకు ఎస్ఎఫ్ఎస్ఐ, ఎన్ పి ఆర్ డి సంఘాలు వినతిప్రతం

**కాప్రా / జవహర్ నగర్, జులై 9: నినాదం న్యూస్ :**
మీసేవా కేంద్రాల్లో దోపిడిని అరికట్టి ప్రజలకు న్యాయమైన సేవలు అందించాలని కోరుతూ ఎస్ఎఫ్ఎస్ఐ, ఎన్‌పిఆర్డీ సంఘాల నేతలు మంగళవారం ఎమ్మార్వో సుచరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఎల్ఎమ్ మీ సేవా కేంద్రానికి ఆధార్ కార్డు కావాలని వెళితే రూ.10వేలు కావాలని చెప్పడంతో కంగుతున్న సదరు వినియోగదారుడు అంత కట్టలేమని చెప్పడంతో రూ.6- 700కు అయితే చేస్తామని చెప్పడంతో అప్పుచేసి డబ్బులు కట్టాడని పేర్కొన్నారు. జవహరనగర్‌లో అత్యధికంగా ప్రజలు కూలీ పనికి వెళితే పొట్టగడుస్తదని, ఇలాంటి పేదలపై మీ సేవా కేంద్రం నిలువున దోపిడి చేయడం దుర్మార్గమని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ బాధితులకు అండగా నిలిచారు. కుల, ఆదాయం ధ్రువపత్రాల కోసం రూ. 2వేల నుంచి 10వేల వరకు వసూలు చేస్తున్న మీసేవలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నతాధికారులు మీ సేవా కేంద్రాలపై దృష్టి సారించి పేద ప్రజలకు మీసేవా ఛార్జీలకు లోబడి సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు. అవినీతి మీసేవా కేంద్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించాలని కొలను హనుమంత రెడ్డికి వినతి



**కుత్బుల్లాపూర్, జూలై 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని అవసరమైన పలు ప్రాంతాలలో నెలకొన్న విద్యుత్ సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా మల్లంపేట్, శంబీపూర్ గ్రామం, కె.వి ఆర్, స్ప్రింగ్ వుడ్స్, ప్రణీత్ నతురల్ బౌంటీ, ల్యాక్ రిడ్జ్ కాలనీలో తీవ్రమైన 3 -ఫేస్ విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందుకు కొలను హన్మంత్ రెడ్డి స్పందించి వీలైనంత త్వరగా అధికారులతో మాట్లాడి శంబీపూర్‌లో విద్యుత్ సమస్య ఏర్పడకుండా ఉండేందుకు అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కార్పొరేటర్ రావుల శేషగిరి పాదయాత్ర



**కుత్బుల్లాపూర్, జూలై 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ జెఎన్ఎన్యూఆర్ఎం ప్రాంతంలోని ప్రజా సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునుటకు డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి స్థానికులతో కలిసి మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ జేఎన్ఎన్‌యుఆర్ఎమ్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, రమాదేవి, మురళి, మహేందర్ రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పరిశీలించిన కలెక్టర్

**-పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలి**



నిజామాబాద్ ప్రతినిధి, జూలై 9 (నినాదం న్యూస్) : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న పనులను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. మాక్లూర్, నందిపేట్ మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన పనులను పరిశీలించారు. మాక్లూర్ మండలంలోని ముల్లంగి, బొంకన్పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాన్ని, నందిపేట్ మండలం డీఎస్.రాజనగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను, నర్సరీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. పాఠశాలల్లో వంట గది, వరండా, అదనపు గదులు, వాటర్ సంప్, టాయిలెట్స్ తదితర నిర్మాణాలు, మరమ్మతు పనులను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా జరుగుతోందా, వాటర్ సప్లై కనెక్షన్ ఉందా, నీటి సరఫరా విషయమై సర్వే బృందాలు వచ్చి వివరాలు సేకరించాయా? అని ఆరా తీశారు. ఇప్పటికే చాలావరకు పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, ఇంకనూ పలు స్కూళ్లలో వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. వర్షాకాలం సీజన్ అయినందున పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకుని, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. నర్సరీని సందర్శించిన సందర్భంగా, ఆయా రకాల మొక్కలు పెంచుతున్న తీరును పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. డీఎస్.రాజనగర్ గ్రామంలో స్థానికులు కలెక్టర్ ను కలిసి సీ.సీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విన్నవించగా, ఉపాధి హామీ పథకం కింద రోడ్లు, డ్రైనేజీలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాక్లూర్, నందిపేట్ మండలాల ప్రత్యేక అధికారులు ముత్తెన్న, జగన్నాథ చారి, పంచాతీరాజ్ ఈ.ఈ భావన్న, ఎంపీడీఓ కిరణ్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

- విద్యార్థులకు పెట్టే అల్పాహారం చూసి ఎమ్మెల్యే ఫైర్
- విద్యార్థులు అస్వస్థతకు గురైతే చర్యలు
- సమయపాలన పాటించకుంటే తప్పుకోండి
- వసతి గృహ నిర్వాహకులకు వార్నింగ్



**మిర్యాలగూడ, జూలై 9:-(నినాదం న్యూస్):**
మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను మంగళవారం ఎంఈఓ బాలాజీనాయక్ తో కలసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ హాస్టల్ లోని ఉదయం అల్పాహారం చూసి నాణ్యత లేకుండా ఎలాంటి పోషకాలు లేని ఇలాంటి అల్పాహారం విద్యార్థులకు పెడుతున్నారా అంటూ హాస్టల్ సిబ్బంది, ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఉదయం పెట్టే అల్పాహారం లిస్ట్, మంగళవారం అల్పాహారంలో ఉపయోగించిన సరుకుల లిస్ట్ వెంటనే నాకు వివరణ ఇవ్వాలని సూచించారు. అనంతరం హాస్టల్ పరిసరాలు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్ లో టాయిలెట్స్ శుభ్రంగా లేవని ఇలా ఉండటం వల్ల దోమలు అధికమై విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి వెంటనే వాటిని శుభ్రపరచి ప్రతిరోజూ పారిశుధ్యం నిర్వహించాలని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉదయం ప్రార్థనలో పాల్గొనని సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మంచిగా విద్యనభ్యసించి తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. రాజకీయాలు చేయడానికి వచ్చిన రాజకీయ నాయకుణ్ణి కాదన్నారు. అప్పుడైనా, ఇప్పుడైన, ఎప్పుడైనా ఒక సామాజిక కార్యకర్తని మాత్రమేనన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చని అన్నారు.

## సందడిగా సీత్లా పండుగ



**నూతనకల్ జులై 9 (నినాదం న్యూస్):**
గిరిజనులకు ఎంతో ప్రధానమైన పండుగ సీత్లా వారి ఆరాధ్య దైవం సీత్లా దేవికి ప్రత్యేక పూజలు చేయడమే ఈ వేడుక ఒకప్పుడు గిరిజనుల ప్రధాన వృత్తి ఆవులు మేకల పెంపకం ఆవులకు మేకలకు ఆషాడ మాసంలో గాలికుంటు వ్యాధి సోకి వందల సంఖ్యలో అవి మరించేవి తమ జీవన ఆధారమైన ఆవులకు మేకలకు ఇలాంటి వ్యాధులు సంక్రమించకుండా అది క్షేమంగా ఉండాలని గిరిజనులు సీత్లా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడాన్నే సీత్లా (దాటుడు) పండుగ అంటారు. బంజారాలు ఈ పండుగను మండల కేంద్రంలోని సోమ్లతండా,బక్కహేమ్లతండ, టీక్యతండా, మాచనపల్లి, మల్లన్న గుడితండా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో సోమ్లతండా రేషన్ డీలర్ సోనీ, సూర్యాపేట జిల్లా అంగన్వాడి సూపర్డెంట్ హుస్సేన్ నాయక్ ,సజ్జన్ నాయక్, మాదారు నాయక్,శంకర్ నాయక్, మాన్యా నాయక్, నరసింహ నాయక్,లీమా నాయక్, ఖీమా నాయక్, కృష్ణ ,శంకర్ ,రవీందర్, నాగు, గిరిజన,విద్యార్థి, ఉద్యోగ సంఘం నాయకులు, తదితరులు పండుగ సందడి నెలకొంది.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



**కోదాడ,జూలై 9 (నినాదం న్యూస్):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి కోదాడ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ (నేషనల్ స్టూడెంట్స్ డే ) సందర్భంగా పట్టణంలోని స్థానిక సుగుణ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది అని అన్నారు . 1948 జులై 9న ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఐదుగురు విద్యార్థులతో ఏబీవీపీ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల విద్యార్థుల సమస్యలతో పాటు సమాజంలో జరిగే అన్యాయాన్ని నిరంతరం వ్యతిరేకిస్తూ విద్యార్థుల కోసం సమాజం కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు




**చింతపల్లి ,జూలై 9 (నినాదం న్యూస్):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డివిజన్లోని వివిధ మండలాల్లో 76 వ జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ డివిజన్ పరిధిలోని పీఏ పల్లి, నేరేడుగొమ్ము ,చింతపల్లి, డిండి, మండలాల్లో ఈ వేడుకల్లో నిర్వహించారు.పి ఏ పల్లి లో విద్యార్థులతో ఘనంగా ర్యాలీ, నేరేడు కొమ్ము,చింతపల్లి,మోడల్ కాలేజ్ ల లో విద్యార్థులతో సెమినార్ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యుడు యలమల గోపీచంద్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గత 75 ఏళ్లుగా ఎన్నో విద్యారంగ సమస్యల పట్ల పోరాటం చేస్తూనే ఉందని, కళాశాలల లో మౌలిక వసతులు, ఫీజు రీయింబర్స్, హాస్టల్స్ సమస్యలు ఆకాడమిక్ సమస్యలను పరిష్కరించడంలో తమ పరిషత్ ముందుంటుందని అన్నారు. ఈ .కార్యక్రమంలో దేవరకొండ నగర జాయింట్ సెక్రెటరీ కటికల ఈశ్వర్, దేవరకొండ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు దామోజీ అమితేష్, శివ, సాయి, అఖిల్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం

**చౌటుప్పల్. జులై 9(నినాదం న్యూస్):**
కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపులే పాఠశాల, కళాశాల నుండి బదిలీలు,పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ ఈ.స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమమును కళాశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని,కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అతిధి ఉపాధ్యాయులు కూడా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడి వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని వినతిపత్రం

**చింతపల్లి, జూలై 9 ( నినాదం న్యూస్) :** వీఆర్వోల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు గతంలో విఆర్ఓ.లు గా పనిచేసిన దేవరకొండ డివిజన్లోని వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు మంగళవారం దేవరకొండ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌ను ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ కు సంఘం తరపున వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తేవడంలో ముందంజలో ఉన్న వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ దేవరకొండ డివిజన్ ఉద్యోగులు జిల్లా అధ్యక్షుడు పగిళ్ల వెంకటయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ సంఘ డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి. మహేందర్, దేవరకొండ డివిజన్ సంఘ అధ్యక్షుడు ఉల్పాల శ్రీనివాసరెడ్డి ,ప్రధాన కార్యదర్శి పోలే రామస్వామి, టి ఎన్ జి వో ప్రధాన కార్యదర్శి చేపూరు రామస్వామి, నాయకులు నూనె శ్రీనివాస్ వల్కి లక్ష్మయ్య, ఎలిజాల భాస్కర్, సంబరాజు వెంకట్ రావు, వావిళ్ళకోల్ శ్యామ్, కొప్పెర అంజయ్య, దున్న వెంకటయ్య, మహేశ్వరం వెంకటయ్య ,వై .శ్రీనివాస్ రెడ్డి, ఓ. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ రామారావు

**కేసముద్రం, జూలై 9 , (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ను మంగళవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈఓ రామారావు మాట్లాడుతూ...2024-25 విద్యా సంవత్సరం 100 ఫలితాలు సాధించాలని, ఎస్ఎస్సీ వార్షిక ఫలితాలలో విద్యార్థులు జిపిఏ 10/10 సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, గైర్హాజరు అయిన పిల్లల ఇంటి వద్దకు వెళ్లే తగిన కారణాలు తెలుసుకొని పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డీఈఓ రామారావు10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వివిధ సబ్జెక్టులలో విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. బాగా పాఠశాల తనిఖీకి వచ్చిన డీఈఓ రామారావుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తో పాటు ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ సంతోష్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ నేరెళ్ల పద్మ పాల్గొన్నారు.



## ఒక్క పక్క విద్యాశాఖపై సిఎం రివ్యూ... మరోపక్క విద్యార్థుల చేత పని

- మహబూబ్ నగర్ జిల్లాలో వింత అనుభవం

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 09(నినాదం న్యూస్):** జిల్లా పర్యటనలో భాగంగా విద్య శాఖ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న సమయం లోనే మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం కొత్త మొల్గర గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం రంగయ్య విద్యార్థుల చేత ప్రమాద కరంగా పాఠశాల గేటు మరమ్మత్తు పనులను ముందుండి చేయించడం పట్ల పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఈ పాఠశాల మరమ్మత్తులకు రూ. 8.65 లక్షలను కేటాయించగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మరో రూ. 3.50 లక్షల నిధులను కేటాయించి పనులను చేపట్టింది. కాగా ప్రభుత్వ%శీ% ఉన్నత లక్ష్యంతో ముందుకు నడుస్తుంటే కొందరు ఉపాధ్యాయుల తీరు మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా విద్యార్థుల చేత పనులు చేయించడం మానుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా విద్యార్థులు గేటు మరమ్మత్తు పనులు చేస్తుండగా ఆ పాఠశాల పక్కనే ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పర్యటనకు వచ్చిన ఎంపీడీవో ఉండడం కొసమెరుపు.



## ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 9 (నినాదం న్యూస్) :**
జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలు ప్రారంభం అయినా విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడం దారుణమని ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య నిజామాబాద్ జిల్లా సమితి గా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల సందర్శన నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలతో పాటు ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, విద్యార్థులకు సరైన బాల, బాలికలకు టాయిలెట్స్ లేవన్నారు. దాంతోపాటు విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, శిథిలావస్థలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను ఉన్నాయని వాటి సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా విద్య శాఖ కార్యాలయం లో కోఆర్డినేటర్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశామన్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు నవీన్, వంశి,సుధాకర్ పాల్గొన్నారు.



## మాదిగల బస్తీ బాటను విజయవంతం చేయాలి : గణేష్



**చౌటుప్పల్ జులై 9(నినాదం న్యూస్):**
సంస్థాన్ నారాయణపురం ఈ నెల 10వ తేదీన గాన రాష్ట్ర మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి వ్యాప్తంగా చేపట్టనున్న మాదిగల బస్తీ బాటను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ మండల ఉపాధ్యక్షుడు వసుకుల గణేష్ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 12శాతం రిజర్వేషన్ల సాధనకై పిడమర్తి రవి మాదిగల బస్తీ బాట చేపట్టారన్నారు. నెల 10వ తేదీన హైదరాబాద్ కంటోన్మెంట్ లో ప్రారంభమయ్యే మాదిగల బస్తీబాటకు మాదిగ విద్యార్థులు, నాయకులు సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## నామినేటెడ్ పోస్టులలో ముదిరాజులకు అవకాశం ఇవ్వాలి

- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గెలుపులో ముదిరాజుల కీలకపాత్ర
- సముచిత స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నాం
- ముదిరాజు సంఘం రాష్ట్ర నాయకులు బాస బోయినర్ భాస్కర్



**కోదాడ,జూలై 9 (నినాదం న్యూస్):**
రైతులు పంట పండించుకోవడం కోసం వర్షం కోసం ఏ విధంగా అయితే ఆకాశం వైపు చూస్తున్నారో అదేవిధంగా ముదిరాజులు సమస్యల పరిష్కారం కోసం ఉత్తం దంపతుల వైపు చూస్తున్నారు అని ముదిరాజ్ రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. హుజూర్నగర్, కోదాడ నియోజక వర్గాలలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గెలుపు కోసం ముదిరాజ్ కులస్తులు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో ముదిరాజు కులస్తులు అనేక అవమానాలకు గురైనారని తెలిపారు. నియోజకవర్గంలో ముదిరాజులను ఓటు బ్యాంకు గానే వాడుకున్నారు. ఇంతవరకు ఎటువంటి పదవులు కూడా మా కులస్తులకు అందించలేదని ఆయన అన్నారు. ముదిరాజులకు నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలని కోరారు. అందుకే మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు.

## ధరావత్ మంగ్త్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్



**కేసముద్రం జులై 9 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం భవానిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో జిల్లేడు తండాకి చెందిన ధరావత్ మంగ్త్య మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి పార్థివదేహన్ని పూలమాల వేసి నివాళలర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి సభ్యులు దస్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శంకర్, ప్రభాకర్ గౌడ్, రాజు, నవీన్, భాస్కర్, కేవుల,తదితరులు పాల్గొన్నారు..

## చిన్న గొడవ తీసిన ప్రాణం

**కోదాడ,జూలై 9 (నినాదం న్యూస్):**
చిన్న గొడవ ఒకరి ప్రాణం తీసింది. అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన పల్లె సుధాకర్ (33), అను అతనిని అదే గ్రామానికి చెందిన తుళ్లూరు అచ్చయ్య అను అతను తమకు గల గడ్డివాము పంచాయతీని విషయంలో గొడవపడ్డారు . ఈ క్రమంలో సుధాకర్ నెట్టి వేయగా తలకు బలమైన గాయమై చికిత్స పొందుతూ తేదీ సోమవారం రాత్రి హైదరాబాద్ కామినేని హాస్పిటల్ మృతి చెందాడు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### -ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం శ్రీకాంత్



**జమ్మికుంట, జులై 9 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని చేయని యెడల రాష్ట్ర సచివాలయాన్ని మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని ఏఐఎస్డిఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచిన ఇప్పటివరకు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు మాత్రం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన బకాయిలు సుమారు 5000 కోట్లకు పైగా ఉన్నాయని ప్రైవేట్ కాలేజీలలో ఫీజుల కోసం విద్యార్థులను యాజమాన్యాల వేధింపులకు గురి చేస్తున్నారని అయినప్పటికీ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని బకాయిలు విడుదల చేస్తూ ప్రభుత్వ కళాశాలలో అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని తక్షణమే ప్రభుత్వ విద్యా విధానాలను బలోపేతం చేయాలని ఆయన అన్నారు. విద్యార్థుల అన్యాయం జరిగితే సహించేది లేదని వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

## జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

### -వొడితల ప్రణవ్‌ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):**
వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ను కలసి వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ హుజూరాబాద్ నియోజకవర్గ కమిటీ. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో భాగంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. వొడితల ప్రణవ్ జర్నలిస్టులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జర్నలిస్టుల ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను,ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందని రానున్న రోజుల్లో కూడా జర్నలిస్టు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ప్రణవ్ తెలిపారు. మీ యొక్క సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ప్రణవ్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహన్ అయిత రాధాకృష్ణ ఖాజాఖాన్, దొడ్డే రాజేందర్ ప్రసాద్, ఏబూసి సంపత్, కోక్కుల శ్రీరామ్, టి. రాజు, అంబాల శ్రీరామ్, అంబాల రాజు, రఫీ, రవి కృష్ణ, సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే పనులు పూర్తి చేయండి


### -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



**జగిత్యాల, జూలై 09(నినాదం న్యూస్):**
డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలను సత్వరంగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు సూచించారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులకు 80 లక్షలు నిదులు మంజూరు కాగా డబుల్ బెడ్ రూం ఇండ్ల ను పరిశీలించి, మౌలిక సదుపాయాల పనులు త్వరిత పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.వెంట డి ఈ మిలింధ్, ఏ ఈ రాజ మల్లయ్య, గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్లు మంజూరు చేయగా డబల్ బెడ్ రూం ఇండ్ల పనులను,డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు,సెప్టిక్ ట్యాంక్,వివిధ అభివృద్ధి పనులను అధికారులు,ప్రజా ప్రతినిదులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఈఈ లు రహమాన్, శేఖర్ రెడ్డి, డి ఈ లు రాజేశ్వర్, మిలింద్, జలంధర్, ఏఈ లు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్‌గా మెట్టు సాయికుమార్


### -సాయికుమార్‌ను సన్మానించిన జిల్లా ఫిషరీస్ చైర్మన్ మల్లేష్



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మెట్టు సాయికుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేష్. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ఫిషరీస్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సాయికుమార్ నువ్వు కలిసి వారిని గజమాల తో సత్కరించడం జరిగిందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన అన్నారు. సాయికుమార్ ను రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పార్టీ అధిష్టానానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిషరీస్ జనరల్ సెక్రెటరీ చెన్నమనేని ప్రశాంత్ ఉన్నారు.

# ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తా

- కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో మాట్లాడాను
- కసితో ప్లాన్ ప్రకారం ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నా
- ఎములాడలో మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఆయా ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ ను కలిశానన్నారు. అవసరమైతే ఆయనను సైతం ఎములాడకు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తానన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షిణకాశీ వేములవాడకు విచ్చేసిన నేపథ్యంలో ఎములాడ రాజరాజేశ్వర ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. ఎములాడ రాజన్నతోపాటు కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక ప్రకారం కసితో పనిచేస్తున్నానని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొద్దిసేపటి క్రితం పట్టణంలో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి సంబంధించి భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ,జై శ్రీరామ్ అనేటోల్లు నిజమైన మున్నూరు కాపులు. ఇయాళ మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం సంతోషంగా వుంది. సంఘ భవన నిర్మాణం కోసం నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తా.నని హామీ ఇచ్చారు. "మీరంతా కష్టపడి పనిచేసినందుకే నేను గెలిచి మంత్రి ని అయ్యాను. నా గెలుపుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా సహకరించారు. నాకు భారీ మెజారిటీ అందించిన వేములవాడ ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తా. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తా అని తెలిపారు.నేను అన్ని కుల సంఘాలకు నిధిలిచ్చిన. దయచేసి రాజకీయ పార్టీలకు సంబంధం లేని వ్యక్తులను కుల సంఘాల బాధ్యతలు అప్పగించాలి. పొరపాటున పార్టీలు జొరబడితే కుల సంఘాలు చీలే ప్రమాదముంది. అందరి సహకారంతో కుల సంఘాలు అభివృద్ధి కావాలి.అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఇల్లంతకుంట మండల కార్యదర్శి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెలుపూరి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పలు రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ పెట్టుబడి సాయం అన్నదాతకు అందలేదు. వెంటనే రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ గాను ఎకరానికి 7500 రైతుల అకౌంట్లో వేయాలి. వ్యవసాయ కూలీలకు 12000 కౌలు రైతులకు 15000 నేరుగా అకౌంట్లో వేయాలి. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ నిర్ణీత గడువులోగా చేయాలని, ఎవరికి కేటాయించకుండా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి. ఇంటి స్థలం లేని వారికి 200 గజాల స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని. నిరుద్యోగ భృతి 3116 ప్రతి నిరుద్యోగి అకౌంట్లో వేయాలి. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు.

## సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో పాట పాత్ర గొప్పది



**జమ్మికుంట, జులై 9 (నినాదం న్యూస్):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట ఫ్యాకల్టీ ఫోరం నిర్వహణలో మంగళవారం "పాట, పద్యం- సామాజిక స్పృహ" అంశముపై తెలుగు అధ్యాపకులు శ్రీ. రేన ఈశ్వరయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖర్ ప్రారంభిస్తూ వరుస సమావేశాలను నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ ఫోరం కన్వీనర్ ఎడమ శ్రీనివాసరెడ్డి ని అభినందించారు, సామాజిక స్పృహను పెంచడంలో పాట ప్రాముఖ్యత గొప్పదని చెప్పారు.శ్రమ నుండి పాట పుట్టిన విధానం, వివిధ సామాజిక ఉద్యమాలలో పాట నిర్వహించిన పాత్ర, తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమాలలో పాట యొక్క ప్రాముఖ్యత, తెలుగు సమాజంలో వివిధ దశలలో సామాజిక స్పృహను కలిగించడంలో పాట ఏ రకంగా తోడ్పడిందో ఈ విషయాలన్నింటినీ తెలుగు సాహిత్యకారులను ఉటంకిస్తూ, సందర్భానుసారంగా పాటలను పాడుతూ పద్యాలను చదువుతూ ఈశ్వరయ్య ప్రసంగించారు. ఈశ్వరయ్య ప్రసంగంపై స్పందిస్తూ ఫ్యాకల్టీ ఫోరం కన్వీనర్, ఎడమశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సాహిత్య ప్రయోజనము, దానిలో పాట ప్రాముఖ్యత,దాన్ని సామాన్య ప్రజలకు చేరవేయడానికి అధ్యాపకులు పబ్లిక్ ఇంటలెక్చువల్సుగా ఉండాల్సిన అవసరాన్ని, పాత్రికేయులు, బోధనా రంగంలో ఉన్నవాళ్లు సాంస్కృతిక ఉద్యమకారులుగా ఉండాలన్న ఆశయాన్ని వ్యక్తపరిచారు. అనంతరం విద్యార్థులు,అధ్యాపకులు అడిగిన ప్రశ్నలతో చర్చ కొనసాగింది. ఈ సమావేశంలో అధ్యాపకులు సుజాత, సువర్ణ, స్వరూపారాణి, సుష్మ మమత, అనూష, రమేష్, శ్రీనివాసరెడ్డి, రవి, ప్రశాంత్, సాయి కుమార్, అరుణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి





**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):**
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలని వావిలాల పి హెచ్ సి పరిధిలో పనిచేసే సిబ్బందికి ఆయన సూచించారు. మంగళవారం జరిగిన సమావేశంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు హుజురాబాద్ జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు, సూపర్వైజర్స్ ,హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) అందరికీ వర్షాకాలంలో సంభవించే సీజనల్ డిసీజెస్ (డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా) మీద రివ్యూ మీటింగ్ జమ్మికుంట ఆరోగ్య ఉపకేంద్రం వన్ లో తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వైద్యులు సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడంతో పాటు వర్షాకాలంలో సంభవించే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే పాటించాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైద్యులు ఫర్హాను ఉద్దీన్, కార్తీక్, మహెూన్నత, సంధ్యారాణి, చందన ,అనిల్, హిమ బిందు, శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్స్ అరుణ, రత్నకుమారి ,స్వరూప, సదానందం సరళ మంజుల పలువురు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణలో యువత భాగస్వాములు కావాలి

- గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్పీ అశోక్‌కుమార్




**జగిత్యాల, జూలై 09(నినాదం న్యూస్):**
సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో బాగంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యవత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదన్నారు. కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాదంచాలనీ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయి వీటి నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను ఆశ్రయించాలి అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. డ్రగ్స్ నివారణలో యువత పాత్ర పై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెస్ పోటీలలో రాణించిన అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):**
చెస్ విశ్వ క్రీడ అని మేధోసంపత్తిని పెంచేటువంటి క్రీడ అని తద్వరా వివిధ పోటీలలో విజయాలను చాలా సులువుగా సాధించవ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేంద్ రెడ్డి , అధినేత, వివిధ కార్యక్రమాల పట్ల దృష్టి సారించాలని చెప్పారు. ప్రాథమిక దశల్లో విద్యార్థులకు వివిధ రకాల క్రీడల గురించి అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా చెస్ క్రీడకు ప్రత్యేకత ఉందని ప్రత్యేకంగా విద్యార్థులకు పోటీతత్వాన్ని ఎదురుకొనుటకై తగిన ఆలోచనలు అందజేస్తాయని చెప్పారు.విద్యార్థులకు క్రీడల పట్ల అవగహాన పెంచాలని మరియు వారికి కావల్సిన వనరులను కల్పించాలని తద్వారా ఘనవిజయాలు సాధింపచేయవచ్చని చెప్పారు.ఇటీవల కాలంలో కరీంనగర్ చెస్ అసోసియేషన్ వారి సౌజన్యంతో జీనియస్ చెస్ అకాడమి వారు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో అగ్రగామిగా నిలిచి రాష్ట్ర స్థాయి గుర్తింపును కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆర్ సుచరిత, అండర్ 11 బాలికల విభాగంలో తృతీయ స్థానం, జి.ఆయాన్, 4 వ తరగతి, అండర్-9 విభాగంలో 2వ స్థానం, యస్. వేదాంశ్ 4వ తరగతి, అండర్-9 బాలుర విభాగంలో 3వ స్థానం, యం. లికిత్, 6వ తరగతి, అండర్ 11 బాలుర విభాగంలో మొదటి స్థానం, యస్. సరాహర్షిని, 7వ తరగతి, అండర్ 11 బాలికల విభాగంలో 2వ స్థానం, సాయి ప్రణవి, 6వ తరగతి, 6వ స్థానం మరియు అద్వేతయ, 8వ తరగతి, అండర్ 12 బాలికల విభాగంలో 2వ స్థానం కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబడే మరిన్ని విజయాలను నమోదు చేయాలని కోరారు.ప్రాథమికంగా పాఠశాల స్థాయిలో పరీశీలన చేసి వివిధ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా నిపుణులైన వ్యాయమ ఉపాద్యాయులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని చెప్పారు.అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అర్హత పత్రాలను అందజేశారు. విజేతలందరు అద్భుతమైన విజయాలను నమోదు చేసి తెలంగాణకే వన్నె తేవాలని కోరారు. అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థులందరు విధిగా వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### -సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):**
నగరంలోని అర్హులైన పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, వీధి కుక్కలు, కోతుల బెడద నుండి నగరవాసులను రక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ, స్మార్ట్ సిటీగా ఎంపికైన కరీంనగర్ లో అనేక సమస్యలు ఉన్నాయని గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, ఇప్పుడైనా నగరపాలక అధికారులు ప్రజాప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. నగరంలో వీధి కుక్కలు కోతుల బెడద విపరీతంగా ఉందని చిన్నపిల్లల్ని బైకుల మీద వెళుతున్న వారిని వెంబడించి కరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు నివారణ చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు.ప్రధానంగా గత 20 సంవత్సరాలు నుండి డంపింగ్ యార్డ్ ఎండాకాలంలో తగలబడుతూ దట్టమైన పొగ వ్యాపిస్తూ నగరవాసులను ఉక్కిరి,బిక్కిరి చేస్తుందని అన్నారు. దీని మూలంగా శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, వర్షాకాలంలో డంపింగ్ యార్డ్ తడవడం మూలంగా దుర్వాసన వస్తుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు నత్తనడకగా జరుగుతుందని, పలుమార్లు రైల్వేగేట్ పడడం మూలంగా అంబులెన్స్ సైతం ట్రాఫిక్ లో చిక్కుకొని పేషెంట్లు ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీగా ఉన్న కరీంనగర్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని సరైన డ్రైనేజీ సౌకర్యం లేదని మునిసిపల్ అధికారులు పన్నుల మీద పెట్టిన శ్రద్ధ నగరవాసులకు సౌకర్యాలు కల్పించడంలో పెట్టడం లేదనిఅన్నారు. నగర కమిటీ సభ్యులు పున్నంరవి,పుల్లెల మల్లయ్య, కొం పల్లి సాగర్, నాయకులు గజ్జల శ్రీకాంత్, గాజుల కనకరాజు, రోహిత్, కే.నాగమణి, ద్యావా అన్నపూర్ణ, రోజా, డి.శ్రీకాంత్, అనిల్, చెలికాని శ్రీనివాస్, ఆరిఫ్ ,మొహిద్దిన్, అనంతొజు రమేష్,మహమ్మద్ అమీర్ పాల్గొన్నారు.

# వానకాలం

## కంటి సమస్యలతో జాగ్రత్త



*వానకాలంలో పరిసరాలు ఆకుపచ్చగా మారిపోతాయి. కంటికి ఆహ్లాదాన్ని ఇస్తాయి. అయితే, ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. మరో వైపు ఈ కాలం సహజంగానే రోగాలకు అనువైన కాలం. వేసవితో పోలిస్తే వర్షాకాలంలో ఫ్లూ, వైరల్ ఇన్ఫెక్షన్స్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వంటివి ప్రజలను అనారోగ్యాలకు గురిచేస్తుంటాయి. ఇవే కాకుండా వివిధ రకాలైన ఇన్ఫెక్షన్లు కండ్లను కూడా ప్రభావితం చేస్తాయి.*

ఈ కాలంలో కండ్లకు వచ్చే రోగాల్లో ప్రధానమైనది కండ్లకలక. దీనిలో బ్యాక్టీరియా లేదా వైరస్‌తో కూడిన కండ్లకలక ఉండవచ్చు. ఇది అంటువ్యాధి. ఒకరినుంచి మరొకరికి సోకుతుంది. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇది కంటి అల్సర్లకు దారితీస్తుంది. ఒక్కోసారి కంటిచూపు పోయే ప్రమాదమూ ఉంటుంది. కాబట్టి వానకాలంలో కంటి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన చికిత్స మొదలైన అంశాలపై అవగాహన ఉండాలి. వర్షాకాలంలో కండ్లకు సంబంధించిన సమస్యల్లో ప్రధానమైంది కండ్లకలక. కంటిలో తెల్లటి భాగాన్ని, కనురెప్పల లోపలి భాగాలను కప్పి ఉంచే పల్చటి శ్లేష్మపు పొరను కంజంక్టివా అంటారు. ఈ పొరకు వచ్చే ఇన్‌ఫ్లమేషన్‌ను కండ్లకలక (కంజంక్టివైటిస్) అని పిలుస్తారు. ఇది వైరస్, బ్యాక్టీరియాల మూలంగా వచ్చే ఇన్ఫెక్షన్లు, పారాసైట్ల పీడనం, అలర్జీల వల్ల తలెత్తుతుంది. అంతే కాకుండా ఎడినోవైరస్ వంటి ఒక ప్రత్యేక వైరస్‌ల సమూహం కారణంగా కూడా ఫోలిక్యులర్ కండ్లకలక రావడానికి అవకాశాలు ఉంటాయి. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే అది కంటి అల్సర్లకు దారితీస్తుంది. సకాలంలో సరైన చికిత్స అందించకపోతే ఈ అల్సర్ల కారణంగా చూపు దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది. కాగా, కండ్లకలకలో ప్రధానంగా రెండు రకాలు ఉన్నాయి. ఒకటి.. ఫారింగో-కంజంక్టివల్ ఫీవర్(పీసీఎఫ్). రెండోది ఎపిడెమిక్ కెరటో కంజంక్టివైటిస్. ఫారింగో కంజంక్టివల్ ఫీవర్ (పీసీఎఫ్) ఫారింగో కంజంక్టివల్ ఫీవర్ రకం కండ్లకలక వచ్చినవారిలో గొంతునొప్పి ఉంటుంది. దీని తీవ్రత తేలికపాటిగానే ఉన్నప్పటికీ ఇది తరచుగా వస్తుంది. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్స్ ఉన్న పిల్లలు, యువతరంలో ఈ రకమైన కండ్లకలక ఎక్కువగా కనిపిస్తుంది. పైగా వానకాలంలో వ్యాపించే కండ్లకలక కేసుల్లో పీసీఎఫ్ కేసులే అధికం. ఎపిడెమిక్ కెరటో కంజంక్టివైటిస్ ఇది తీవ్రమైన కండ్లకలక. ఇది చాలా తక్కువమందిలో కనిపిస్తుంది. దీని ప్రభావం కొంచెం తీవ్రంగానే ఉంటుంది. నిర్లక్ష్యం చేస్తే ఇది కంటి ముందుభాగాన్ని అంటే కార్నియాను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల దీర్ఘకాలిక దృష్టి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది.



**ఆ వైరస్ వల్లనే..** కండ్లపై ఎడినోవైరస్ ప్రభావం వల్ల కండ్లకలక సోకుతుంది. సాధారణంగా వర్షాకాలంలో వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉంటుంది. వైరస్‌లు వృద్ధి చెందడానికి ఈ తేమ అనుకూలంగా మారుతుంది. దీంతో వర్షాకాలంలో రకరకాల వైరస్‌లు వృద్ధి చెందుతాయి. వీటిలో ఒకటే ఎడినోవైరస్. అయితే ఎడినోవైరస్ సోకినంత మాత్రాన కండ్లకలక రాదు. దీనిలోని కొన్ని ప్రత్యేక స్ట్రెయిన్‌ల వల్ల మాత్రమే ఈ సమస్య తలెత్తుతుంది. దీని ప్రభావం వారం నుంచి 10 రోజులపాటు ఉండవచ్చు. ఇక ఇన్ఫెక్షన్ ప్రభావం అందరిలోనూ ఒకేలా ఉండదు. ఒక్కో రోగిలో వైరస్ ఒక్కోలా రూపాంతరం చెంది, వేర్వేరు లక్షణాలను చూపిస్తుంది. ఎడినోవైరస్‌లో 51 రకాల స్ట్రెయిన్స్ ఉంటాయి. వాటిలో 3, 4, 7వ స్ట్రెయిన్స్ వల్లనే కండ్లకలక వస్తుంది. ఈ మూడు స్ట్రెయిన్స్‌ను కలిపి సీరోటైప్స్ అంటారు.

**లక్షణాలు:** కంటిలో నొప్పి, మంట. కండ్లు ఎర్రబడటం లేదా గులాబీ రంగుకు మారడం. కంటి నుంచి తరచూ నీరు కారడం. స్వల్ప జ్వరం. కండ్ల కింద వాపు. కండ్లలో దురద. వెలుతురును చూడలేకపోవడం. కొంతమందిలో జ్వరం, తేలికపాటి గొంతునొప్పి కూడా ఉండవచ్చు. కండ్లలోంచి ఊసులు ఎక్కువగా రావడం. నీరే ప్రధాన కారణం వర్షం కురిసినప్పుడు కండ్లలోకి నీరు పోవడం, కలుషితమైన నీటితో ముఖం కడుక్కున్నప్పుడు నీరు కండ్లలోకి వెళ్లడం వల్ల కండ్లకలక వస్తుంది. అంతేకాకుండా బ్యాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్స్ కండ్లపై ప్రభావం చూపినప్పుడు, కండ్లకలక సోకిన వ్యక్తి ద్వారా కూడా ఇతరులకు వ్యాధి వ్యాపిస్తుంది.

జాగ్రత్తలు కండ్లకలక అంటువ్యాధి. కనుక వ్యాధి సోకిన వారు ఇతరులకు దూరంగా ఉండాలి. కండ్లకలక బాధితులు జనం ఎక్కువగా ఉండే చోటుకు వెళ్లకూడదు. తరచూ చేతులను శుభ్రం చేసుకోవాలి. కండ్లను చేతితో తాకకూడదు. టవల్స్ లాంటి వ్యక్తిగత వస్తువులను ఇతరులతో పంచుకోకూడదు. కండ్లలోకి నీరు పోకుండా జాగ్రత్త వహించాలి. కండ్లకలక ఏ రకమైందో నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స తీసుకోవాలి. గోరువెచ్చటి కాపడాలు, ఐ డ్రాప్స్, మంట నుంచి ఉపశమనం పొందడానికి అనెల్జిసిక్స్ వాడవచ్చు. కాంటాక్ట్ లెన్సులు పెట్టుకోవడం మంచిది. మెత్తటి, తడిగా ఉన్న టవల్‌తో కంటి స్రావాన్ని సున్నితంగా శుభ్రపర్చాలి.

**చికిత్స...** కండ్లకలక అంత ప్రమాదకరమైన వ్యాధి కాదు. కానీ వ్యాధి వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకూడదు. లక్షణాలు కనిపించిన వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించాలి. వైద్యుడి సూచన మేరకు యాంటి బయాటిక్ మందులు, ఐ డ్రాప్స్, ఆయింట్‌మెంట్ వాడాల్సి ఉంటుంది.



## అవని

### బేబీకార్న్ కుర్‌కురే



**కావలసిన పదార్థాలు..**
బేబీకార్న్: ఎనిమిది, శనగపిండి: రెండు టేబుల్ స్పూన్లు, బియ్యపు పిండి/కార్న్‌ఫ్లోర్: రెండు టేబుల్ స్పూన్లు, కారం: రెండు టీస్పూన్లు, పసుపు, ధనియాల పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్: ఒక టీస్పూన్ చొప్పున, గరంమసాలా: అర టీస్పూన్, వేయించిన జీలకర్ర పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** స్టవ్‌మీద గిన్నెపెట్టి రెండు కప్పుల నీళ్లుపోసి బేబీకార్న్‌ను ఐదు నిమిషాలపాటు ఉడికించాలి. చల్లారిన బేబీకార్న్‌ను సన్నగా పొడవాటి ముక్కలుగా కోయాలి. ఒక గిన్నెలో బేబీకార్న్ ముక్కలు, శనగపిండి, బియ్యపు పిండి, కారం, పసుపు, ఉప్పు, ధనియాల పొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్, గరం మసాలా, జీలకర్ర పొడి వేసి, బాగా కలిపి కొద్దిగా నీళ్లు చల్లి కార్న్ ముక్కలకు పిండి పట్టేలా కలపాలి. నీళ్లు ఎక్కువగా పోసి జారుగా కలపొద్దు. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక కార్న్ ముక్కలను విడివిడిగా వేసి దోరగా కాల్చుకుంటే బేబీకార్న్ కుర్‌కురే సిద్ధం.

### బ్రెడ్ పకోడీ



కావలసిన పదార్థాలు బ్రెడ్ ట్కస్లైసెస్: ఆరు, శనగపిండి: ఒక కప్పు, పచ్చిమిర్చి: ఆరు, జీలకర్ర: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, అల్లంవెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు, చాట్‌మసాలా, గరం మసాలా: పావు టీస్పూన్ చొప్పున, కొత్తిమీర, పుదీనా తరుగు: పావు కప్పు చొప్పున, వంటసోడా: చిటికెడు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** మిక్సీ జార్‌లో పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు వేసి కొద్దిగా నీళ్లుపోసి మెత్తగా గ్రైండ్ చేయాలి.ఒక గిన్నెలో శనగపిండి, కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, చాట్ మసాలా, గరం మసాలా, ఉప్పు, వంటసోడ వేసి.. కొద్దిగా నీళ్లుపోసి బజ్జీల పిండిలా జారుగా కలపాలి. బ్రెడ్ ముక్కలపై పుదీనా మిశ్రమం రాసి ఒకదానిపై ఒకటి పెట్టి అంచులు కట్ చేసి.. మూలగా రెండు ముక్కలు చేసి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక బ్రెడ్ ముక్కలను శనగ పిండిలో ముంచి విడివిడిగా వేయిస్తే వేడివేడి బ్రెడ్ పకోడీ సిద్ధం.

## నినాదం మార్కెట్


### ఆన్లైన్ షాపింగ్‌లో మోసపోకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకోండి..




ఈ రోజుల్లో ప్రజలు ఇ కామర్స్ వెబ్‌సైట్లలో ఆన్లైన్ షాపింగ్ చేయడానికి ఇష్టపడుతున్నారు. మీరు ఎలక్ట్రానిక్ వస్తువులు, బట్టలు, ఫర్నిచర్, బూట్లు ఇంకా కిరాణా వస్తువులు వంటి వాటిని ప్రతిచోటా ఆర్డర్ చేయవచ్చు. అది గ్రామం లేదా నగరం ఏదైనా కావచ్చు. ఆన్‌లైన్ షాపింగ్‌లో సమయాన్ని ఆదా చేయడంతో పాటు మీకు ఇష్టమైన వస్తువులు కూడా డిస్కౌంట్లు, ఆఫర్ లలో లభిస్తాయి. కానీ ఆన్లైన్ షాపింగ్ యొక్క ఈ అభిరుచి కొన్నిసార్లు ప్రజలకు విపరీతంగా మారుతుంది. ఇలాంటి వార్తలు ప్రతిరోజూ కనిపిస్తున్నాయి. ఇక్కడ కొనుగోలు చేసిన వస్తువుల స్థానంలో కొన్ని ఇతర చౌకైన వస్తువు లేదా నాణ్యత లేని వస్తువు ఒక్కోసారి వస్తుంది. ఈ రకమైన మోసాన్ని నివారించడానికి మీరు అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. తద్వారా మీరు భవిష్యత్తులో ఎలాంటి మోసానికి గురికాకుండా ఉండగలరు. కాబట్టి.. ఈ రోజు మనం ఆన్లైన్ షాపింగ్ చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే దాని గురించి తెలుసుకుందాము.

ముందుగా మనం కొనబోయే వస్తువు రేటింగ్ ను తనిఖీ చేయాలి.
ముందుముందు సమ్యలు రాకుండా రిటర్న్ పాలసీని చూసిన తర్వాతే కొనుగోలు చేయండి.
ముఖ్యంగా సోషల్ మీడియాలోని లింక్‌ల నుండి దూరంగా ఉండాలి.
కొన్ని ఆర్డర్స్ కు క్యాష్ ఆన్ డెలివరీ ఎంపిక చేసుకోవడం మంచిది.
డెలివరీ అయిన వెంటనే మీ వస్తువును తనిఖీ చేయండి.
ఒకవేళ మీరు ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నప్పుడు మోసానికి గురైతే ఏమి చేయాలన్న విషయానికి వస్తే.. కస్టమర్ వేరే వస్తువును ఆర్డర్ చేసినట్లు చాలా సార్లు గమనించవచ్చు. కానీ., తప్పు వస్తువు పంపిణీ చేసిన చాలా సందర్భాలలో.. ఫిర్యాదు తర్వాత తప్పుడు వస్తువులు డెలివరీ చేయబడితే ఇ -కామర్స్ కంపెనీలు వాపసు ఇస్తాయి. కానీ కొన్ని సందర్భాల్లో ఇది జరగదు. నిబంధనలు, షరతులను పేర్కొంటూ కంపెనీలు వాపసు ఇవ్వడానికి నిరాకరిస్తాయి.

## 108-మెగా పిక్సెల్స్ కెమెరాతో రెడ్ మీ నుంచి మరో బడ్జెట్ ఫోన్



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ తన రెడ్‌మీ 13 5జీ ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. భారత్ మార్కెట్లోకి రెడ్‌మీ ప్రవేశించి పదేండ్లవుతోంది. ఈ నేపథ్యంలో రెడ్‌మీ తన రెడ్‌మీ 13 5జీ ఫోన్‌ను ఆవిష్కరించింది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2ఏఈ (యాక్సిలరేటెడ్ ఎడిషన్) ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ఫోన్ 108 మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా విత్ 3ఎక్స్ ఇన్-సెన్సర్ జూమ్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13 మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 33వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5030 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. రెడ్‌మీ 13 5జీ ఫోన్ 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,499 లకు లభిస్తుంది. హవేలియన్ బ్లూ, బ్లాక్ డైమండ్, ఆర్చిడ్ పింక్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుందీ ఫోన్. ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్, కంపెనీ ఆన్ లైన్ స్టోర్ తోపాటు రిటైల్ షోరూముల్లో ఈ నెల 12 మధ్యాహ్నం 12 గంటల నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. సెలెక్టెడ్ బ్యాంకు కార్డు సాయంతో కొనుగోలు చేస్తే రూ.1000 క్యాష్ బ్యాక్ ఆఫర్ అందుబాటులో ఉంది. రెడ్‌మీ 13 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ షియోమీ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్ తోపాటు 6.79 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2400 పిక్సెల్స్) ఐపీఎస్ ఎల్‌సీడీ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 4 ఎన్ఎం ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఏఈ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. రెడ్‌మీ 13 5జీ ఫోన్ శాంసంగ్ ఐఎస్ఓసీఈఎల్ఎల్ హెచ్ఎం6 సెన్సర్ తోపాటు 108-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా కలిగి ఉంటుంది. ప్రైమరీ కెమెరా 3ఎక్స్ ఇన్ సెన్సర్ జూమ్ ఆప్షన్ తో వస్తోంది. ఇంకా 2-మెగా పిక్సెల్ మాక్రో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. ఈ ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. యాక్సెలరో మీటర్, గైరోస్కోప్, ఈ-కంపాస్, ప్రాగ్జిమిటీ సెన్సర్, అంబియెంట్ లైట్ సెన్సర్, ఇన్ ఫ్రా రెడ్ ట్రాన్స్ మీటర్, బయో మెట్రిక్ అథంటికేసన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటుంది.

## స్టాక్ మార్కెట్ల జోరు

### సరికొత్తగా జీవితకాల గరిష్ఠాలకు సూచీలు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మరోసారి సరికొత్త జీవితకాల గరిష్ఠాలకు చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు.. చివరకు రికార్డు స్థాయిలో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. ఉదయం 80,107.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,397.17 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరుకొని ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. చివరకు 391.26 పాయింట్ల లాభంతో 80,351.64 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం కిత్రం సెషన్‌తో పోలిస్తే 24, 351.00 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. చివరలో కొనుగోళ్ల మద్దతుతో 24,443.60 పాయింట్లకు పెరిగి జీవితకాల గరిష్ఠానికి చేరింది. చివరకు 112.65 పాయింట్లు పెరిగి.. 24,433.20 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,771 షేర్లు పెరిగాయి. మరో 1,664 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో మారుతీ సుజుకీ, ఎంఅండ్ఎం, ఐటీసీ, టైటాన్ కంపెనీ, దివీస్ ల్యాబ్స్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఓఎన్‌టీసీ, టాటా కన్స్యూమర్, రిలయన్స్ ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ నష్టపోయాయి. ఐటీ, ఎనర్జీ మినహా అన్ని రంగాల సూచీలు ఆటో, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, రియల్టీ షేర్లు ఒకటి నుంచి 2శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు సానుకూలంగా ముగిశాయి.

## వంటగ్యాస్ కస్టమర్ల ఈ-కేవైసీకి నో డెడ్ లైన్.. తేల్చేసిన కేంద్ర మంత్రి



వంట గ్యాస్ సిలిండర్ల వినియోగదారుల ఈ-కేవైసీ ప్రక్రియకు ఎటువంటి తుది గడువు లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. 2023లోనే ఎల్పీజీ ఈ-కేవైసీ ప్రక్రియ చేపట్టాలని కేంద్ర చమురు సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తదనుగుణంగా గ్యాస్ ఏజెన్సీలు తమ కస్టమర్ల ఈ-కేవైసీ ప్రక్రియ మొదలు పెట్టాయి. గ్యాస్ ఏజెన్సీల వద్దే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని కొన్ని సంస్థలు పట్టుబ ట్టడంతో వంట గ్యాస్ వినియోగదారులు ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేరళ అసెంబ్లీలో విపక్ష నేత వీడీ సతీశన్ లేఖ రాశారు. సతీశన్ లేఖపై ప్రతి స్పందించిన హర్దీప్ సింగ్ పూరీ.. ఎల్పీజీ ఏజెన్సీ సంస్థల్లోనే తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తిచేయాలన్న నిబంధన లేదని స్పష్టం చేశారు. కేంద్ర చమురు సంస్థలు తమ వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యాన్ని కలిగించబోవని పేర్కొ న్నారు. 'బోగస్ కస్టమర్ల తొలగింపునకు కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థలు గత ఎనిమిది నెలలుగా ఈ-కేవైసీ ఆధార్ అథంటికేషన్ ప్రక్రియను నిర్వహి స్తున్నాయి. వంట గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలోనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ డెలివరీ సిబ్బంది కస్టమర్ల వివరాలు ధృవీకరిస్తారు. డెలివరీ సిబ్బంది తమ వద్ద ఉన్న మొబైల్ ఫోన్లలోని యాప్ సాయంతో కస్టమర్ల ఆధార్ వివరాలను నమోదు చేసుకుని ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. కస్టమర్లు తమ సౌలభ్యానికి అనుగునంగా సమీపంలోని డిస్ట్రిబ్యూటర్ షోరూమ్ కు వెళ్లి కూడా ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేయొచ్చు. అలాగే కేంద్ర చమురు సంస్థల యాప్‌లు ఇన్ స్టాల్ చేసుకుని సొంతంగా ఈ-కేవైసీ అప్ డేట్ చేయొచ్చు' అని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు.

## 20 లక్షల మైలురాయి దాటిన ఎస్‌యూవీ కార్లు..

### భారీ డిస్కౌంట్లు ఆఫర్ చేసిన టాటా మోటార్స్ ..!

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ కీలక మైలురాయిని చేరుకున్నది. టాటా పంచ్ టాటా నెక్సాన్ , టాటా హారియర్, టాటా సఫారీ (ఓల్డ్ అండ్ న్యూ) ఒ టాటా సియర్రా వంటి తమ ఎస్‌యూవీ కార్ల విక్రయాలు 20 లక్షల మైలురాయిని దాటాయని మంగళవారం టాటా మోటార్స్ ప్రకటించింది. 1991లో టాటా మోటార్స్ దేశీయ మార్కెట్లో తొలిసారి ఎస్‌యూవీ టాటా సియర్రా కారును ఆవిష్కరించింది. అటుపై 2014 ఆటో ఎక్స్ పోలో టాటా నెక్సాన్, సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీ కారు టాటా పంచ్ కార్లను మార్కెట్లోకి తెచ్చింది. తన ఎస్‌యూవీ కార్ల విక్రయాలు 20 లక్షల మైలురాయిని దాటిన సందర్భంగా వాటిపై రూ.1.40 లక్షల వరకూ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపింది. దేశంలోని ఇతర కార్ల తయారీ కంపెనీలతో పోలిస్తే టాటా మోటార్స్ కార్లన్నీ గ్లోబల్ ఎన్-క్యాప్, భారత్ ఎన్-క్యాప్ వద్ద 5-స్టార్ సేఫ్టీ రేటెడ్ కార్లుగా ఉన్నాయి. ఇక టాటా హారియర్ రూ.14.99 లక్షలు (ఎక్స్ షోరూమ్), టాటా సఫారీ రూ.15.49 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతున్నాయి. వీటిలో సెలెక్టెడ్ వేరియంట్లపై రూ.1.40 లక్షల వరకూ డిస్కౌంట్ అందిస్తున్నది. వీటితోపాటు టాటా నెక్సాన్.ఈవీ కారుపై రూ.1.30 లక్షలు, టాటా పంచ్.ఈవీ కారుపై రూ.30 వేల డిస్కౌంట్ ఆఫర్ చేస్తున్నట్లు ప్రకటించింది. తన ఎస్ యూవీ కార్లపై ఆఫర్లు ఈ నెల 31 వరకూ ప్రీ బుకింగ్స్ చేసుకున్న వారికి అందుబాటులో ఉంటాయని టాటా మోటార్స్ తెలిపింది.

## 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**-జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్**



**సుల్తానాబాద్, జూలై 09 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామం లో అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సర ఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.మంగళ వారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కు మార్ సుల్తానాబాద్ మండలంలో పలు గ్రా మాల్లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఐత రాజ్ పల్లి గ్రామంలో యార్ల మల్లయ్య ఇంటి వద్ద ఆటో లో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 క్విం టాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు.సదరు రేషన్ బియ్యాన్ని పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించా మని అన్నారు.యార్ల మల్లయ్యపై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరి గిందన్నారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబం ధిత అధికారులు డి టి లు శంకర్ గౌడ్,రవీందర్ రాథోడ్, మల్లికార్జున రావుతదితరులు జిల్లా పౌ ర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా...!

**-పాలకుర్తి మాజీ జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని జూలై 09 (నినాదం న్యూస్):**
జెడ్పీటీసిగా పదవీ భాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తైన సంధర్భంగా పాలకుర్తి మండల ప్రజాపరిషత్ అధికారులు జెడ్పీటీసి కందుల సంధ్యారాణి ని సన్మానించడం జరిగింది.పాలకుర్తి రైతువేదికలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి కందుల సంధ్యారాణి హజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.గ్రామాల అభివృద్ధికి అధికారులు అందించిన సహకారం మరువలేనిది,గత ఐదు సంవత్సరాలుగా పాలకుర్తి జడ్పిటిసిగా మండలానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో పదవులు వున్నా లేకున్నా ప్రజలకి వారి సేవలను అందించడం జరుగుతుందనీ, పాలకుర్తి మండల ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయిలో ఉన్నాననీ అన్నారు.నేటితో నా బాధ్యత ముగియలేదు ప్రజలందరి ప్రతి సమస్యలో నేను ముందుంటాను, మండల ప్రజలకు పేరు పేరునా హృదయపూర్వక కృజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శిశికల,ఎంపిఓ షబ్బీర్ ఆలి ఎ.ఈ శ్రీనివాస్ , ఏ పి ఎం సదానందం, ఏ పి ఓ కొమురయ్య, ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ విజయ,సువర్ణ మరియు కార్యదర్శులు మండల అధికారులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ కోర్టు ఏజిపిగా ఆవుల లక్ష్మి రాజం

**సుల్తానాబాద్, జూలై 09 (నినాదం న్యూస్):**



సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసి స్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది ఆవుల లక్ష్మీరా జంను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. త న నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు,బార్ అసో సియేషన్ న్యాయ వాదులకు ఆవుల లక్ష్మీరాజం కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బార్ అ సోసియేషన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు బెల్ట్‌లు, పెన్నులు అందజేత



**మంథని జూలై 09 (నినాదం న్యూస్) :**
మంథని పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల. విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం దివంగత లోకే రాము జయంతిని పురస్కరించుకొని లోకే మనోహర్ , లోకే షరత్ లు బెల్టులు, పెన్నులు, ఇతర ఉపయోగకర వస్తువులు అందజేశారు. ఎంతో ఉదార స్వభావం కలిగిన లోకే మనోహర్, లోకే శరత్ లు తమ్ముడు లోకే రాము జ్ఞాపకార్థం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. పేద విద్యార్థులకు సహాయం చేయడం, ఆసుపత్రిలో ఉన్నటువంటి వారికి సహకరించడం, అలాగే కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఎందరో కరోనా బారిన పడిన బాధితులకు లోకి మనోహర్ లోకి శరత్ లు బాసటగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. పిన్న వయసులో కరోనా సమయంలో మృతి చెందిన రాము జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్ మాట్లాడుతూ లోకే మనోహర్, లోకే శరత్ లాంటి దాతల సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వీరి ఉదార స్వభావానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు టక్కేగారి రాధాకృష్ణ, పాత్రికేయుడు మహావాది సతీష్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు బి. వనిత, పి ఉమా, బి శంకర్, ఎం సుమలత, ఎస్ శ్రీనివాస్, టి శారద, వై నందు, కే శ్రీనివాస్, ఏ రాజేందర్, అవదానుల మాధురి, బి రమణ, జి ఉమా లు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం

**సుల్తానాబాద్, జూలై 09 (నినాదం న్యూస్):**
విద్యార్థుల సమస్యలపై ఏబీ వీపీ నిరంతరం పో రాటం చేస్తుందని ఉమ్మడి జిల్లా కరీంనగర్ హాస్ట ల్ విభాగ్ కన్వీనర్ రాచూరి ప్రవీణ్ స్పష్టం చేశా రు.ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలో ని వివేకానంద జూనియర్ కళాశాలలో 76 వ ఏ బీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా రాసురి ప్రవీణ్ మా ట్లాడుతూ విద్యార్థి సమస్యలపై అఖిల భారతీ య విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాటం చే స్తుందని చెప్పారు.ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై,జాతీయ పునః నిర్మాణం కోసం కృషి చేస్తుందని అన్నారు.విద్యారంగ స మస్యలను ఎత్తి చూపుతూ నిరంతరం ఉద్య మాలు చేసిందన్నారు.నేటికీ 76 వసంతాలు పూ ర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్ర పంచవ్యాప్తంగా అవతరించిందని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వ రకు ప్రతి విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. కేవలం 5 గురి మొదలైన ప్రపంచంలోనే అ తిపెద్ద విద్యార్థి సంఘంగా అవ తరించి నేడు 75 వ ఆవిర్భవ ది నోత్సవ వేడుకలు జరుపుకుంటుందని అని అన్నారు.

# బెల్లంపల్లిలో మహిళా న్యాయవాదిపై దాడి

- **న్యాయం కోసం హైకోర్టు ముందు బైఠాయించిన మహిళ న్యాయవాది**



**బెల్లంపల్లి జూలై 9 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఒంటరి మహిళ ఫించను తీసుకుంటున్నారని ఫిర్యాదు చేసినందుకు మహిళా న్యాయవాది గాదవేణి మమతపై సోమవారం రాత్రి దాడి జరిగింది.బాదితురాలు తెలిపిన వివరాల ప్రకారం రైల్వేరడగంబాల బస్తీకి చెందిన చిప్పరి విక్టోరియా ఆమె భర్త కరుణాకర్ ఉన్నప్పటికి ఆ మహిళ ఒంటరి మహిళ పించను తీసుకుంటు ప్రభుత్వాన్ని మోసం చేస్తుందని ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసానని తెలిపారు.ఈ విషయంపై గతంలోనే జిల్లా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా.ఆ విషయం మనసులో పెట్టుకొని రైల్వే రడగంబాల బస్తీలో హనుమాన్ ఆలయం వద్దకు పిలిపించి మెప్మా ఆర్పీల సమక్షంలోనే విక్టోరియా కూతురు నందిని తనపై దాడి చేసిందని మమత ఆరోపించారు.నాలుగు నెలల గర్భిణి అని కూడా చూడకుండా దాడి చేశారని ఆమె విలపిస్తు తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యే వినోద్ పిఎ ప్రసాద్ తల్లి సైతం తనను బెదిరించారని ఆమె ఆరోపించారు.ఒంటరి మహిళ పింఛను తీసుకుంటున్నందుకు ఫిర్యాదు చేస్తే తనపై కక్ష కట్టి దాడికి పాల్పడ్డారని,అంతేకాకుండా ఆమె భర్త కరుణాకర్ తనను తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తనపై జరిగిన దాడి విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తనకు న్యాయం జరిగే వరకు తాను పోరాడతానని తెలిపారు.మరో న్యాయవాది తన తల్లి సభ్యురాలిగా ఉన్న గ్రూపులోను చీటింగ్ జరిగిందని కేసు నమోదు చేయించారని తెలిపారు.స్థానిక ఆర్ పి లను సైతం బెదిరించి 2లక్షల రూపాయలు కూడా తీసుకున్నారని ఆమె ఆరోపించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే పిఎ ప్రసాద్ అండతో కరుణాకర్ తనను బెదిరిస్తున్నాడని తెలిపారు.తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆమె తెలిపారు.ప్రభుత్వ సొమ్ము అక్రమంగా వినియోగించుకుంటున్న వారిపై పిర్యాదు చేస్తే తప్పేంటని ఆమె ప్రశ్నించారు.కాగా ఇరువర్గాలకు చెందిన మహిళలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.బెల్లంపల్లిలో తనకు అన్యాయం జరుగుతుందని బాధిత మహిళ న్యాయవాది మంగళవారం కూడా హైదరాబాదులోని హైకోర్టు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.తనకు న్యాయం జరిగే వరకు తన ఒంటరి పోరాటం ఆగదని ఫోన్ లో తేల్చి చెప్పారు.

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

- **బిజెపి అధ్యక్షులు. కూకట్ల నాగరాజు**
- **బిజెపి అధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**



**సుల్తానాబాద్, జూలై 09 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి పట్ట ణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.మంగళవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట వినతి పత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు గడు స్తున్న రైతుల హామీలు నెరవేర్చడంలేదని, కమి టీల పేరుట కాలయాపన చేస్తూ మోసం చేస్తు న్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పే ర్కొన్నట్టు 2 లక్షల రూపాయల వ్యవసాయ రు ణాన్ని బేషరతుగా మాఫీ చేయాలని కోరారు. అ లాగే సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15వేలు,కౌలు రైతు, కూలీలకు 12వేల నుండి 15 వేల రూపాయలు అందించాలి,ప్రధానమంత్రి పంటల బీమా యోజ నను వెంటనే అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమములో మున్సిపాలిటీ బి జెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు,మహిళా మో ర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ ఎన్ సి వనజా, మాటూరిలత, బిజెపి ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్,ఎలవేని తిరుపతి,పోచంపల్లి ఈశ్వర్, జి ల్లా నాయకులు చిట్టవేని సదయ్య, బుర్ర సతీష్ గౌడ్,శేకర్ మాస్టర్,గట్టేపల్లి కొల్లూరి సంతోష్, వీ రగోని కిరణ్,ఇగురం రామస్వామి,మేండ శంకర య్య,సలిగంటి కొమురయ్య తదితరులు పాల్గొ న్నారు.

## సెప్టిక్ ట్యాంక్ సంఘటన దురదృష్టకరం

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 09( నినాదం న్యూస్):**
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బాలుడు సెప్టిక్ ట్యాంక్ లో పడ్డ సంఘటన దురదృష్టకరమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. కరీంనగర్ లోని హాస్పిటల్ కు వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. బాలుని కుటుంబానికి రూ. 10 వేలు అందించి, వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. మరోవైపు ఆసుపత్రిలో జరిగిన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని, అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు. ఆసుపత్రిలోని అధికారులు, సిబ్బంది అజాగ్రత్తగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

## గౌరీగుండాల వాటర్ ఫాల్ సందర్శించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి రూరల్, జూలై 09 (నినాదం న్యూస్):**
పెద్దపల్లిమండలంలో సబ్బితం గౌరీ గుండాల జలపాతాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం సందర్శించారు. జలపాతాన్ని ప్రజలు సందర్శించేందుకు వెళ్ళడానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా తెలిపారు. వాటర్ ఫాల్స్ వద్ద పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జలపాతం వరకు రహదారి విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. జలపాత పరిసర ప్రాంతంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి రాంమూర్తి,నూగిల్ల మల్లయ్య,భూతగడ్డ సంపత్,సందనవేన రాజేందర్,మస్రత్, కట్కూరి సుధాకర్ రెడ్డి,ఆరె సంతోష్ ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన



**కాగజ్ నగర్ జులై 9( నినాదం న్యూస్):**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో లిశ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీలి వ్యవస్థాపకులు మరియు లిబిజెపి కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనితలి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు 41 మంది హాజరు కాగా వారిలో 22 మందికి శస్త్రచికిత్స కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్దులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ లిఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామనిలి ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు.

## పంట సాగులో మెలకువలకోసం రైతు నేస్తం!

- **కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 9(నినాదం న్యూస్ )**
పంట సాగులో ఎదురయ్యే సమస్యలను అధిగమించడంతో పాటు అధిక దిగుబడి కొరకు మెలకువలు అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం 15వ ధారావాహిక కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆర్. శ్రీనివాస్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరి పంటలో స్వల్పకాలిక రకాల సాగు, ముఖ్యమైన పంటలలో కలుపు యాజమాన్యంపై రాష్ట్ర స్థాయి శాస్త్రవేత్తల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 3 రైతు నేస్తం వి. సి. యూనిట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం ముఖా ముఖి కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ముందు ఉంచి, సందేహాలు నివృత్తి చేసుకొని మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సహాయ వ్యవసాయ సంచాలకులు మిలింద్ కుమార్, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, డివిజనల్ స్థాయి వ్యవసాయ విస్తరణ అధికారులు, దాదాపు 250 మంది రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాల పైన అవగాహన

**కాగజ్ నగర్ జులై 9 (నినాదం న్యూస్):**



కొమరం భీం జిల్లా ఎస్పీ శ్రీ.శ్రీనివాస్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో కాగజ్న గర్ మండలం రాస్పల్లి గ్రామంలోని జడ్పీఎస్ఎస్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు కాగజ్ నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా రమాదేవి గారు మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం కాగాజ నగర్ ఫోన్ నంబర్ లి87126705656లి కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది షీ టీం సభ్యులు రమాదేవి సునీత పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి స్టాల్స్ కేటాయింపు



**బెల్లంపల్లి జూలై 9 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కూరగాయలు మాంసాహారం విక్రయాల మార్కెట్ లో అర్హులైన వారందరికీ స్టాల్స్ కేటాయించబడతాయని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు.ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ లో నిర్మిస్తున్న108స్టాల్స్,షట్టర్ లను ఎవరైతే విక్రయదారులు గత కొన్ని సంవత్సరాలుగా కూరగాయలు,ఇతర విధాల నిత్యావసర సరుకులు అమ్ముకుంటున్నారో వారికే ఖచ్చితంగా అందజేయ బడతాయని ఆమె పేర్కొన్నారు.లబ్ధిదారులు దళారులను, మధ్యవర్తులను నమ్మవద్దని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు,మంచిర్యాల జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో సరైన లబ్ధిదారులకు మాత్రమే స్టాల్స్ కేటాయించబడతాయని,ఎవరు కూడ బయట వ్యక్తుల మాటలు విని మోసపోకూడదని ఆమె కోరారు.

## గిరిజన విద్యార్థులు ఇస్రో, జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం సందర్శన!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 9(నినాదం న్యూస్ ):**
ఐ టి డి ఏ పరిధి లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలల ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల గిరిజన విద్యార్థులు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ప్రోత్సాహంతో మంగళవారం రోజున ఇస్రో కేంద్రం ఒక ఆత్మీయమైన ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలతో తమకు ఉన్నటువంటి అనుమానలను నివృత్తి చేసుకున్నారు ఇస్రో కార్యక్రమాలు, రిమోట్ సెన్సింగ్, భవిష్యత్ ప్రాజెక్టులు, లాంచ్ వాహనాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో ముక్యంగా రాకెట్ ప్రదర్శన, ఇది విద్యార్థులను అంతరిక్ష సైన్స్, టెక్నాలజీ పట్ల విద్యార్థులలో మరింత ప్రేరణతో నింపింది. ఈ విద్యా ప్రయాణం యువ మేధావులలో స్టెమ్ విద్య పట్ల ఆసక్తిని రగిలించింది.



## అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు

**బెల్లంపల్లి జులై 9 (నినాదం న్యూస్):**



బెల్లంపల్లి మండలం లోని అంగన్వాడి టీచర్ లకు సిడిపిఓ ఉమాదేవి ఆధ్వర్యంలో మంగళ వారం ప్రీ స్కూల్ శిక్షణ తరగతులు నిర్వహించా రు.ఈ ప్రాజెక్టు సమావే శంలో టీచర్లందరికి ఐసిడిఎస్ యాక్టివిటీస్,ఇసిసిఇ యాప్,ఎన్ హెచ్ఎస్ యాప్ ల గురించి వాటి వాడకంపై కూలంకుషంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆకెనపల్లి,చొప్పరపల్లి,తాండూరు మండలానికి చెందిన పలువురు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**అన్ని విద్యాసంస్థల్లో కాన్సియస్ క్లబ్బుల ఏర్పాటు - విద్యార్థులు పెడదారి పట్టకుండా అవగాహన కల్పించండి**
**- డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** అధికారులు, ప్రజలు అందరం కలిసి డ్రగ్స్ అనే మహమ్మారిని జిల్లా నుంచి తరిమికొడదామని, కరీంనగర్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా తయారు చేద్దామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు నిచ్చారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో డ్రగ్స్ నియంత్రణపై ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత డ్రగ్స్, ఆల్కహాల్ ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యసనాల బారిన పడి యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. సమస్య మన దాకా వస్తే గాని తెలియదని, సమస్యను మొగ్గలోనే తుంచేస్తే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. యువత వాటి బారిన పడకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీవితాలను నాశనం చేసుకున్న తర్వాత అప్పుడు ఏం చర్యలు తీసుకున్న లాభం ఉండదని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు అసలు మూలాల నుంచి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డ్రగ్స్, గంజాయి బారిన విద్యార్థులు పడకుండా అవగాహన కల్పించేందుకు జిల్లాలో అన్ని విద్యాసంస్థల్లో కాన్షియస్ క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రతి క్లబ్ లో ఇద్దరు ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యార్థులు ఉంటారని పేర్కొన్నారు. వీరంతా చెడు వ్యసనాల బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. జులై నెల ఆఖరి వరకు అన్ని విద్యాసంస్థలు, హాస్టల్లల్లో కాన్సియస్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ మాఫియా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నాన్ బెయిలబుల్ కేసులతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. వీటిపై విస్తృతంగా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, వారికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి వ్యక్తికి జీవితమనది ఒకేసారి వస్తుందని గుర్తు ఎరగాలని పేర్కొన్నారు. చెడు మార్గంలో పయనిస్తూ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి ఎవరైనా విక్రయించినా, కొనుగోలు చేసిన వారు ఎక్సైజ్ తో పాటు అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఏమైనా వివరాలు తెలిస్తే కరీంనగర్ లోని కంట్రోల్ రూమ్ 8019263862, టీజీఎన్ ఏబీ నంబర్ 8712671111కు సమాచారం ఇవ్వాలని కోరారు. లక్ష్య సాధనకు విద్యార్థులు కఠోరంగా శ్రమించాలని సూచించారు. అనంతరం విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయనున్న కాన్షియస్ క్లబ్బులకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి సుజాత, సంక్షేమ అధికారి సరస్వతి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలపై అధికార యంత్రాంగం

# సమర్థవంతంగా పని చేయాలి

## ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**కొమురం భీమ్ ఆసిఫాబాద్, (నినాదం న్యూస్):** రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వనమహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పనులు, పంట సాగు, ఉద్యోగుల సాధారణ బదిలీలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, ధరణి నిర్వహణ తదితర అంశాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వనం మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని, నర్సరీలు, ప్రకృతి వనాలలో మొక్కల పెంపకం లక్ష్యానికి అనుగుణంగా సిద్ధం చేయాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ మార్గాల ద్వారా ప్రోత్సహిస్తూ అవసరమైన శిక్షణ, బ్యాంకు లింకేజీ రుణాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను ప్రతి విద్యార్థికి 2వ జత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలంలో పంటల సాగుపై రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో సాగుకు అవసరమైన మెళకువలను అందించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో పాటు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి తహసిల్దార్, రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్ స్థాయిలలో త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర రావు, కాసబోయిన సురేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం ద్వారా నిర్దేశించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పనులలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసే పనులు, క్యాంటీన్ల ఏర్పాటు, ఇల్లాలు 78 మీ -సేవా కేంద్రాలు, చేపల పెంపకం, కోళ్ల ఫారం, డైరీ ఫారం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల నమోదులో పొరపాట్లపై జిల్లాలో 15 మండల కేంద్రాలలో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలల నిర్మాణం, అదనపు తరగతి గదుల మరమ్మత్తులు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ వ్యవసాయ సాగులో జిల్లాలోని రైతులకు పత్తి విత్తనాలు, ఎరువుల విక్రయాలలో పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని, నకిలీ విత్తనాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధులు, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యకర్తల సమన్వయంతో వారి పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ పారిశుధ్య నిర్వహణ, దోమల వృద్ధి అరికట్టడం, పాటించవలసిన జాగ్రత్త చర్లపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులను రోజువారీగా పరిష్కరించడం జరుగుతుందని, వచ్చే 10 రోజులలోగా అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉద్యోగుల సాధారణ బదిలీలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్ , జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

**మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమాని పై కేసు నమోదు చేస్తాం - వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి**



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఉదయం జమ్మికుంట పోలీస్ సిబ్బంది పట్టణంలో వాహన తనిఖీలు చేపట్టి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను మైనర్లు నడిపిన వాహనాల తోపాటు ట్రిపుల్ రైడ్ చేసిన వాహన దారులను గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని పట్టణ సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. 53 ద్విచక్ర వాహనాలను పోలీసులు తనిఖీల్లో పట్టుకొని స్టేషన్కు తరలించగా వారికి హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి వాహనదారులతో మాట్లాడుతూ, ప్రతి వాహనానికి తప్పకుండా నెంబర్ ప్లేట్ కనబడే విధంగా ఉండాలని నెంబర్ ప్లేట్ల పైన అనవసరమైన రాతలు రాయకూడదని వాహనదారులకు సూచించారు. దానితోపాటు మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేయబడతాయని అంతేకాకుండా భారీగా జరిమానా విధించబడల్చి వస్తుందని తెలిపారు. ఒక్కొక్క ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేస్తున్నారని ఇది చట్ట వ్యతిరేకమని ఇకపై ట్రిపుల్ రైడ్ చేయకుండా ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు అవుతారో మీరే ఆలోచించుకోవాలని చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే వారికి ఏదైనా ప్రమాదం జరిగితే బాధపడాల్సింది తల్లిదండ్రులని ఆయన అన్నారు. ఎవరైనా వాహనానికి సంబంధించిన పేపర్లు లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా ట్రిపుల్ రైడ్ చేసిన మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని ఎసిపి తెలిపారు. అనంతరం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన చట్టాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు ఏ విషయంలోనైనా పోలీసులు మీకు సహకరిస్తారని పోలీసులకు మీరు కూడా సహకరించాలని చట్టబద్ధంగా ఏ పనైనా పోలీసులు చేస్తారని చట్ట వ్యతిరేక పనులు చేస్తే మాత్రం కఠినంగా శిక్షించాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వరగంటి రవి ఎస్ఐ రాజేష్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


## ఏరులై పారుతున్న మురికి కాలువ : పట్టించుకుని పురపాలక సిబ్బంది



**మంచిర్యాల టౌన్ జూలై 09 (నినాదం న్యూస్) :** మంచిర్యాల పట్టణం ప్రాంతంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో గల భారత్ పెట్రోలియం బంక్ ఆవరణలో ఉన్న డ్రైనేజీ గల మురికి నీరు రహదారి గుండా ఏరులై పారుతుంది. రహదారిపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారు. దాదాపుగా 3 రోజుల నుండి రహదారిపై మురికి నీరు ప్రవహిస్తున్నట్టు సమాచారం తెలిసింది. పెట్రోల్ బంక్ యజమాని సైతం ఇలా మురుగునీరు ప్రవాహం వలన వినియో గదారులు బంకుకు రాక ఆర్థికంగా నష్టపోతున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక కౌన్సిలర్ అలాగే పురపాలక సంఘం కమిషనర్ వారి సిబ్బందితో కలిసి ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా వీడియో

**భారతీయుడు బృందానికి సిఎం రేవంత్ అభినందనలు**






భారతీయుడు2' చిత్ర బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ,సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో సీక్వెల్‌గా తెరకెక్కిన భారీ బడ్జెట్ చిత్రం భారతీయుడు2. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న గ్రాండ్‌గా విడుదలకాబోతోంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఇప్పుడీ సినిమా యూనిట్.. సీఎం రేవంత్ రెడ్డి షరతును పాటించి ఓ వీడియోను విడుదల చేశారు. అందుకుగానూ సీఎం చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. టీవల సీఎం రేవంత్ రెడ్డి సినిమాల విడుదలకు ముందు టికెట్ల ధరలను పెంచాలని మా వద్దకు వచ్చేవారు తప్పని సరిగా డ్రగ్స్, సైబర్ క్రైమ్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ వీడియోను చేయాలని షరతు విధించారు. డ్రగ్స్‌పై మెగాస్టార్ చిరంజీవి చేసిన ఓ వీడియో గురించి చెబుతూ.. ప్రతి ఒక్కరూ అలా అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలని కోరారు. ఇదే విషయాన్ని 'భారతీయుడు2' మీడియా సమావేశంలో ఓ మీడియా పర్సన్ చిత్రయూనిట్‌ని ప్రశ్నించగా.. హీరో సిద్దార్థ్ కల్పించుకుని.. 'ఇప్పటి వరకు ఏ సీఎం కూడా మీరు ఇది చేస్తే, మేము అది చేస్తామని చెప్పలేదు' అంటూ వ్యంగ్యంగా సమాధాన మిచ్చారు. కానీ మీడియా సమావేశం అయిన కాసేపటికే తన మిస్టేక్‌ను తెలుసుకుని.. సారీ చెబుతూ, సీఎం రేవంత్ రెడ్డి షరతు తప్పకుండా పాటిస్తామని ప్రకటించారు. అనంతరం కమల్ హాసన్, డైరెక్టర్ శంకర్, సిద్దార్థ్, సముద్రఖని.. డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ.. ఓ వీడియోని విడుదల చేశారు. ఈ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. 'డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నానికి మద్దతుగా కమల్ హాసన్, శంకర్, సిద్దార్థ్, సముద్రఖని కలిసి ఈ అవగాహనా వీడియో రూపొందిం చడం హర్షించదగ్గ విషయం. ఈ సినిమా బృందానికి నా అభినం దనలు తెలియజేస్తున్నాను' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.


# కల్కి చిత్రం ఓ అద్భుత దృశ్యకావ్యం

## నాగ్ అశ్విన్‌కు మహేశ్ బాబు అభినందనలు




నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' పై ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. విడుదలైన రోజు నుంచి సినీ, రాజకీయ ప్రముఖులు ఈ చిత్రబృందాన్ని అభినందిస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు వారి అభిప్రాయాన్ని తెలుపగా.. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు ఎక్స్ వేదికగా కల్కి టీమ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. తనదైన శైలిలో మూవీపై రివ్యూ ఇచ్చారు. కల్కి ఓ అద్భుతం.. జస్ట్ వావ్. నాగ్ అశ్విన్ విజన్‌కు హ్యాట్సాఫ్. ప్రతి ఫ్రేమ్ కళాఖండంలా ఉంది. అమితాబ్ బచ్చన్ స్క్రీన్ ప్రజెన్స్‌కు ఎవరూ సరితూగరు. కమల్ హాసన్ ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ప్రభాస్ గొప్ప క్యారెక్టర్‌లో చాలా సులభంగా నటించారు. దీపిక ఎప్పటిలాగే అద్భుతంగా కనిపించారు. ఇంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న వైజయంతీ మూవీస్‌కు అభినందనలు అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు దర్శకుడు స్పందిస్తూ.. ధన్యవాదాలు చెప్పారు. 'మీ అభినందనలు అందుకోవడం మా టీమ్‌కు ఆనందంగా ఉంది' అని రిప్లై ఇచ్చారు. నిర్మాణసంస్థ కూడా మహేశ్‌కు థ్యాంక్స్ చెప్పింది.'కల్కి 2898 ఏడీ' విడుదలకు ముందు నుంచే అమెరికాలో ప్రభంజనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. అక్కడి ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పిన నాగ్ అశ్విన్ వారితో కలిసి ఈ సినిమా వీక్షించనున్నారు. అమెరికాలోని ఐమాక్స్‌లో శనివారం మధ్యాహ్నం ఆయన ఆడియన్స్‌తో కలిసి కల్కి చూడనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ పోస్టర్ విడుదల చేసింది. మరోవైపు కల్కి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో ఈ మూవీ రూ.900 కోట్లకు (గ్రాస్) పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటికీ హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో త్వరలోనే ఈ చిత్రం రూ.1000 కోట్లు సొంతం చేసుకోవడం ఖాయమని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ ÷టైర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు.

# కిరణ్ అబ్బవరం మూవీ : టైటిల్ పోస్టర్ రిలీజ్ నేటికి వాయిదా



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం నుంచి రిలీజ్ అవ్వాల్సిన 'క..క'ఐం టైటిల్ పోస్టర్ వాయిదా పడినట్లు సమాచారం. అయితే, 'ఐం'టైటిల్ పోస్టర్ కొన్ని కారణాల వల్ల జూలై 10న విడుదల కానున్నట్లు తెలు స్తోంది. మరోవైపు ఈ చిత్ర ట్రైలర్ ను జులై 13న లేదా 14న ఏదో ఒక తేదీన మేకర్స్ రిలీజ్ చేసే అవకాశం ఉంది. అయితే, రేపు జరగబోయే టైటిల్ పోస్టర్ లాంచ్ ఈవెంట్ లో ట్రైలర్ రిలీజ్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అయితే, నేడు టైటిల్ ప్రకటన వాయిదా పడటానికి గల కారణం ఏంటంటే..సినీ ఇండస్ట్రీలో ముహూర్తాలకు, మంచి రోజులను తప్పకుండా పాటిస్తారు. ఇంకొందరు అయితే మంచి రోజు లేనిదే సెట్లో కూడా అడుగు పెట్టరు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఆషాడం మంచి ముహూర్తం లేని కారణంగా టైటిల్ ప్రకటనను మేకర్స్ వాయిదా వేసినట్లు సమాచారం.శ్రీచక్ర ఎంటర్ టైన్ మెంట్స్,కిరణ్ అబ్బవరం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను సుజీత్, సందీప్ ఇద్దరు దర్శకులు తెరకెక్కిస్తున్నారు. పీరియాడికల్ కథతో వస్తున్న ఈ సినిమాకు మేకర్స్ రూ.20 కోట్ల బ్జడెట్ ఖర్చు చేస్తున్నారట. నిజానికి కిరణ్ అబ్బవరం లాంటి హీరోపై రూ.20 కోట్ల బ్జడెట్ అంటే చాలా ఎక్కువ అనే చెప్పాలి. ఒకరకంగా మేకర్స్ రిస్క్ చేస్తున్నట్టే. కానీ, వారు ఎంచుకున్న కథపై నమ్మకంతోనే కిరణ్ పై అంత పెట్టడానికి సిద్ధమయ్యారట. ఇప్పటికే సైలెంట్‌గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉందట. త్వరలోనే మిగతా పనులన్నీ కంప్లీట్ చేసుకొని అక్టోబర్ లో విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారట మేకర్స్.ఇక ఈ న్యూస్ తెలిసి కిరణ్ అబ్బవరం ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. గ్యాప్ ఇచ్చినా పరవాలేదు..పాన్ ఇండియా సినిమాతో వస్తున్నారు కిరణ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి కిరణ్ అబ్బవరం చేస్తున్న మొదటి పాన్ ఇండియా మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకో నుందో చూడాలి. కాగా ఈ చిత్రాన్ని కిరణ్ కాబోయే భార్య రహస్య గోరక్ దగ్గరనుండి పర్యవేక్షిస్తున్నారు. కిరణ్ అబ్బవరం కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆయన నుండి చివరగా వచ్చిన సినిమా రూల్స్ రంజన్. జ్యోతికృష్ణ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. దాంతో కొంత కాలంగా సిని మాలకు దూరంగా ఉన్నాడు కిరణ్. మరి రాబో యే ఈసినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకోనున్నాడో చూడాలి.

నినాదం సినిమా

## టూ పీసెస్ డ్రెస్ వేసుకోమన్నాడు

**అలనాటి ఫోటో షూట్ గుర్తు చేసుకున్న మనీషా**



'బొంబాయి'తో దక్షిణాది సినీప్రియులకు చేరువయ్యారు నటి మనీషా కొయిరాల. ఆ సినిమా విజయం తర్వాత పలు కోలీవుడ్ చిత్రాల్లో నటించి మెప్పించారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని మనీషా తాజాగా గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఫొటోషూట్‌లు చేస్తామని కొందరు అడిగేవారు. ఆ సమయంలో ఓ ఫొటోగ్రాఫర్ నన్ను తెగ ప్రశంసించాడు. నేను సూపర్‌స్టార్ అవుతానంటూ పొగిడాడు. ఆ తర్వాత టూ పీసెస్ డ్రెస్ తీసుకొచ్చి వేసుకోవాలని సూచించాడు. నేను స్విమ్మింగ్ చేసే సమయంలోనే ఇలాంటి డ్రెస్‌లు వేసుకుంటానని.. సినిమాల్లో అవకాశాల కోసం ఇలాంటి డ్రెస్‌లు వేసుకోను అని నిర్మొహమాటంగా చెప్పేశాను. దీంతో ఆయన నన్ను తిట్టి అక్కడినుంచి వెళ్లిపోయాడు. 'కరగడానికి నిరాకరించే మట్టిముద్ద నుంచి ఎవరూ బొమ్మను తయారుచేయలేరు' అని అన్నాడు. నేను ఆ మాటలను ఇప్పటికీ మర్చిపోలేదు. అందరి మనస్తత్వం ఒకేలా ఉండదని అర్థం చేసుకున్నా. పెద్ద సెలబ్రిటీ అయ్యాక అతడే వచ్చి నాకు ఫొటోషూట్ చేశాడు' అని మనీషా గుర్తుచేసుకున్నారు. 1991లో ఇండస్ట్రీకి వచ్చిన మనీషా ఆతర్వాత పలు భాషల్లో వరుస హిట్ చిత్రాల్లో నటించి అలరించారు. 'బొంబాయి'తో తెలుగు ప్రేక్షకులకు అభిమాన నటిగా మారారు. 2012లో ఆమె అండాశయ క్యాన్సర్‌తో బాధ పడుతున్నట్లు వెల్లడించారు. 2014లో దానినుంచి కోలుకున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బారినపడడంతో కొన్నేళ్లపాటు విరామం తీసుకున్న ఆమె ఇటీవల సంజయ్‌లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌లో మల్లికాజాన్‌గా తన నటనతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. త్వరలోనే ఈ వెబ్‌సిరీస్ రెండో భాగం ప్రారంభం కానుంది..

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741